# ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేసిన రైస్‌మిల్ యజమానుల అరెస్ట్

- ప్రభుత్వ ఆదాయాన్ని కాజేయడం చట్టరీత్య నేరం:
- ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు:
- కొమురం భీం జిల్లా ఎస్పీ నీతిక పంత్






జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం


# ఆదిలాబాద్
## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్


బుధవారం 8 ఏప్రిల్ 2026 పేజీలు : 8


# రెండు దశల్లో జనగణన

- వచ్చే నెల 11 నుంచి ఇళ్ల లెక్కింపు
- 2027 ఫిబ్రవరిలో జనగణన ప్రారంభం
- కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత మొదటిసారి వివరాల నమోదు
- ఈసారి డిజిటల్ పద్ధతిలో వివరాల సేకరణ





**నిర్మల్**

నిర్మల్ జిల్లాలో జనగణన ప్రారంభమైంది. చివరిసారి 2011లో జనాభాను లెక్కించారు. మళ్లీ 2027లో జరగనున్న జనాభా లెక్కల కోసం యంత్రాంగం కసరత్తు మొదలు పెట్టింది. ముందుగా ఇళ్లను లెక్కించి.. అనంతరం సిబ్బంది నియామక ప్రక్రియను పూర్తి చేసి జనాభాను తీయనున్నారు. జిల్లాలో ఇప్పటికే కలెక్టరేట్‌లో ప్రత్యేక - మిగతా3లో

# నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు



- సీపీ అంబర్ కిషోర్ ఝా
- పెండింగ్ కేసులపై సమగ్ర సమీక్ష
- వేగవంతమైన దర్యాప్తుకు ఆదేశాలు

# ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలే ప్రభుత్వ లక్ష్యం

ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా వద్ద ప్రభుత్వ ఆసుపత్రి నుంచి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్,



## భట్టుపల్లి గ్రామ పంచాయతీ అక్రమాలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వార్డు సభ్యులు భాస్కర్ల శ్రీనివాస్,చెట్టి వెంకటేష్



**ఏప్రిల్ 7, సిర్పూర్ (టి) నియోజకవర్గం ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని కాగజ్ నగర్ మండలం భట్టుపల్లి గ్రామ పంచాయతీలో జరుగుతున్న అవినీతి అక్రమాల పై బట్టుపల్లి పాలకవర్గ పంచాయతీ వార్డ్ భాస్కర్ల శ్రీనివాస్, చెట్టి వెంకటేష్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ కె హరితకు స్వయంగా కలిసి బట్టు పల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్నవిధివిధానల ఉల్లంఘనలపై లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వార్డు సభ్యులు శ్రీనివాస్, వెంకటేష్ మాట్లాడుతూ.. బట్టుపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధిలో పారదర్శకతలోపించిందని అన్నారు.పలు అక్రమాలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ హరిత దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సాను కూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ కే.హరితఈ వ్యవహారంపై తక్షణమే విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఇన్-వార్డు విభాగంలో ఫిర్యాదు ప్రతిని అందజేసి రిసీవ్డ్ రసీదు పొందారు. గ్రామంలోని ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా చూడాలని వార్డ్ సభ్యులు జిల్లా కలెక్టర్ ను కోరారు.

## రెండు దశల్లో జనగణన

-మొదటిపేజీ తరువాయి

శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష అభినవ్ గణనను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గృహాల గుర్తింపు, జనగణన వివరాల నమోదులో తప్పులు ఉండకూడదని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని సూచించారు. జిల్లాలవారీగా గణాంకాలు తేలనున్నాయి.తెలంగాణ పర్యాటకం

మొదటి దశలో ఇళ్లు

సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రణాళికలు రూపొందించడానికి జనాభా గణన దోహదపడుతుంది. పదేళ్లకోసారి కేంద్ర ప్రభుత్వం ఈ జనగణన నిర్వహిస్తుండగా, చివరి సారిగా 2011లో చేపట్టింది. 2027లో దేశవ్యాప్తంగా జనాభా లెక్కలు చేయనున్నారు. గణన రెండు దశల్లో జరగనున్నది. మొదటి దశలో మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు గృహాలను లెక్కించనున్నారు. రెండో దశలో 2027 ఫిబ్రవరి నెల నుంచి జనాభా లెక్కింపు ప్రారంభించనున్నారు.

ఈసారి జనాభా గణనను దేశంలో మొదటి సారిగా డిజిటల్ విధానంలో అంటే మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్లను ఉపయోగించి లెక్కించనున్నారు. అలాగే ప్రజలు స్వచ్ఛందంగా తమ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొనే అవకాశాన్ని కల్పించనున్నారు. ఈ ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి 15 రోజుల ముందు నుంచి ప్రజలకు అందుబాటులో ఉంచనున్నారు. ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలు, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి? గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలన్న అంశాలపై అధికారులకు పలు దఫాలుగా శిక్షణ ఇచ్చారు. త్వరలోనే బ్లాక్‌లవారీగా ఎంపిక చేసిన ఎన్యుమరేటర్ల ద్వారా ముందుగా ఇళ్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## నార్లాపూర్ గ్రామంలో సీసీ రోడ్ నిర్మాణం ప్రారంభం



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండీ పంచాయతీ పరిధిలోని నార్లాపూర్ గ్రామం లో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రూ.7 లక్షల వ్యయంతో సీసీ రోడ్ నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని సరండి సర్పంచ్ బాపూజీ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా వంకిడి మాజీ జడ్పిటిసి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అజయ్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమం లో మాజీ సింగిల్ విండో చైర్మన్ పేంటు, ఉప సర్పంచ్ బాపన్ గౌరయ్య, బాపూరావు, వార్డు సభ్యులు మరియు ఇతర స్థానిక ప్రముఖులు హాజరయ్యారు.నిర్మాణం ప్రారంభమైన సీసీ రోడ్ గ్రామానికి సులభ రవాణా వసతులను అందించి, స్థానిక అభివృద్ధికి కీలకంగా తోడ్పడనుంది.స్థానిక నాయకులు పేర్కొన్నారు

## శ్రీ చైతన్య పాఠశాలలో 5వ తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** శ్రీ చైతన్య పాఠశాలలో 5వ తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య మంగళవారం పాఠశాల ప్రిన్సిపల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రత్యేక గ్రాడ్యుయేషన్ గౌన్లు, క్యాప్స్ ధరించి ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, 5వ తరగతి పూర్తి చేసి ఉన్నత తరగతుల వైపు అడుగులు వేస్తున్న విద్యార్థులకు ఇది ఒక మధురమైన మైలురాయి అని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత క్రమశిక్షణతో చదువులో రాణించి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు ప్రదర్శించి అందరినీ అలరించారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో భాగంగా విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లు, జ్ఞాపికలు అందజేశారు. పిల్లల ఆనందం, తల్లిదండ్రుల గర్వభావం, ఉపాధ్యాయుల ఆశీర్వాదాలతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పూలే సేవ సమితి 37,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేత

**బాధితురాలి వైద్య ఖర్చుల కోసం విరాళాలు సేకరణ**



**కేరమేరి ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి ఆసిఫాబాద్:** కెరమెరి మండలం గోయగాం గ్రామానికి చెందిన నిరుపేద వివాహిత సొనుర్లే మంజుల కిడ్నీవాపు సమస్యతో రెండు నెలలుగా అనారోగ్యబాధ లో ఉండగా, ఊపిరితిత్తులు చెడిపోవడం, పక్షవాతం రావడం వలన కాళ్లు, చేతులు పనిచేయక సమస్య ఎదుర్కొన్నారు. ఈ కఠిన పరిస్థితిలో పూలే సేవ సమితి సభ్యులు ముందుకొచ్చారు. సమితి అధ్యక్షుడు మోర్లే తిరుపతి ఆధ్వర్యంలో, దాతల సహాయం తో సేకరించిన 37,000 రూపాయల విరాళాన్ని బాధితురాలి వైద్య ఖర్చులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పూలే సేవ సమితి వ్యవస్థాపకులు మోర్లే తిరుపతి, గుర్లే శ్రీనివాస్, మోర్లే పాండురంగ్, చటారే విజయ్, మోర్లే సుధాకర్, కొట్రంగే శీను, అలాగే గ్రామస్తులు ఆదే శంకర్, సొనుర్లే రమేష్, గొత్రే ఏమాజీ, గొత్రే కిషన్ తదితరులు పాల్గొన్నారు.పూలే సేవ సమితి సభ్యుల ఆర్థిక సహాయానికి గోయగాం గ్రామస్తులు మరియు బాధితురాలి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడీ పిల్లలకు ఏకరూప దుస్తులతో పాటు టీచర్లకు సెల్ ఫోన్ ల పంపిణీ చేసిన సిర్పూర్(టి)శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ రావు



**ఏప్రిల్ 7 సిర్పూర్ (టి) నియోజక వర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్(టి) మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయ ప్రాంగణంలో సీడీపీఓ విజయలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు, పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు, తాహసిల్దార్ రహీముద్దీన్ ఎంపీడీఓ సత్యనారాయణ సూపర్వైజర్ పద్మ లతో కలిసి అంగన్వాడి టీచర్ల కు సెల్ ఫోన్లు, పిల్లలకు ఏకరూప దుస్తులు అందజేశారు. అట్టి సందర్భంగా శాసన సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ రావు మాట్లాడుతూ.అంగన్వాడి టీచర్లు గౌరవ వేతనంతో విధులు నిర్వహిస్తూనే మరోవైపు ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారని అన్నారు.టీచర్ల, ఆయాల గౌరవ వేతనం పెంచాలని అసెంబ్లీలో ప్రస్తావించి డిమాండ్ చేశానని అన్నారు. ప్రభుత్వం కూడా ఆదిశగా చర్యలు చేపడుతుందని తెలిపారు.విపరీతమైన పని ఒత్తిడితో సతమతం అవుతున్న అంగన్వాడీ టీచర్లకు ఉప శమనం కలిగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాల న్నారు. అంగన్వాడి టీచర్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ కలీం,సర్పంచ్లు ఒడ్డేటి నాగమణి, లావణ్య ఉప సర్పంచ్ దుర్గం ప్రశాంత్, అన్ని మండలాల సర్పంచులు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు,నాయ కులు ఒడ్డేటి నానయ్య రాచర్ల మహేష్,రాజశేఖర్, జాగిరి రమేష్, శేఖర్, శ్యామ్ రావు, సంతోష్, బాలాజీ, బాబు, మహేష్, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలే ప్రభుత్వ లక్ష్యం







**మంచిర్యాల, 7 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా వద్ద ప్రభుత్వ ఆసుపత్రి నుంచి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఆర్.ఎం.ఓ.లు భీష్మ, శ్రీధర్, ప్రోగ్రామ్ అధికారులు డా. ప్రసాద్, డా. సుధాకర్ నాయక్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుజాత లతో కలిసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి అనేక చర్యలు చేపట్టుతుందని తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని, స్వయం సహాయక సంఘాల మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైతే మందులు అందిస్తున్నారని తెలిపారు.మంచిర్యాల జిల్లాలో 25 ఆరోగ్య కేంద్రాలు, 100 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ, పల్లె దవాఖానాలు, మాతా-- శిశు ఆసుపత్రులు, ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య, నర్సింగ్ కళాశాలల ద్వారా ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించబడుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథక పరిమితిని 10 లక్షల రూపాయలుగా పెంచి ప్రజా సంక్షేమం దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రులలో సిబ్బంది నియామకాలు, జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం, ఎక్స్ రే, ఫోటోథెరపి సేవలు అందించడం, నర్సింగ్ కళాశాల పనులు వేగంగా కొనసాగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. 72 రకాల రక్త పరీక్షలు తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా నిర్వహించబడుతున్నాయని, జాతీయ క్షయ వ్యాధి, కీటక జనిత వ్యాధుల నియంత్రణ, మొబైల్ ఎక్స్‌రే ద్వారా గ్రామాల్లో పరీక్షలు జరుగుతున్నాయని, మాతా శిశు సంరక్షణలో 100 శాతం గర్భిణుల నమోదు, ప్రసవాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా, 100 శాతం టీకాలు, అసంక్రమణ వ్యాధుల పరీక్షలు, డయాబెటిస్, బీపీ, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి సరైన వైద్య సేవలు అందించడం, 14 ఏళ్ల పైబడిన బాలికలకు హెచ్ పివి వ్యాక్సినేషన్, ఆయుష్ ఆరోగ్య కార్యక్రమాలు (హోమియోపతి, ఆయుర్వేదం) చేపట్టడం జరుగుతున్నదని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు, నర్సింగ్ అధికారులు, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, వెంకటేశ్వర, శ్రీనివాస్, వైద్యాధికారులు డా. అమర్, డా. రమ్య, వైద్య సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతకు అభినందనల వెల్లువ



**జైపూర్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** జైపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన చందుపట్ల జనార్ధన్ రెడ్డి జిల్లా కార్యదర్శిగా ఎన్నిక కావడం సందర్భంగా మంగళవారం స్థానికంగా సంబరాలు నెలకొన్నాయి.ఈ నేపథ్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు.పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, జనార్ధన్ రెడ్డి పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు.ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఆయన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత ఇచ్చిన పార్టీ ఉన్నత నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం గ్రామ స్థాయి నుంచి కృషి చేస్తానని కార్యకర్తలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కూన భాస్కర్, గుడెల్లి శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ ఇరిగిరాల శ్రావణ్ కుమార్,నాయకులు చల్ల విశ్వంబర్ రెడ్డి,జక్కుల వెంకటేశం అంబల్ల సంపత్ రెడ్డి, అంబల్ల రవి,మంతెన లక్ష్మణ్,అరిగెల శ్రీనివాస్ గౌడ్,ఇసుకమల్ల రవి,చంద్రశేఖర్,బల్ల రమేష్ తదితరులు పాల్గొని జనార్దన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇసుకపై అంక్షలు ఎత్తివేయాలని రాస్తారోకో



**జన్నారం,ఏప్రిల్7(ప్రజాజ్యోతి)** ఇసుక పై అటవీశాఖ అధికారుల అంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో డప్పులతో ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పాటు నూతనంగా నిర్మిస్తున్న ఇళ్లకు ఇసుకను సరఫరా చేయకుండా అటవీశాఖ అధికారులు అడ్డుకోవడమే గాకుండా తమపై కేసులు నమోదు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని రాస్తారోకోలో పాల్గొన్న ట్రాక్టర్ల యాజమానులు ఆరోపించారు. నిరుద్యోగులమైన మేము ట్రాక్టర్ల ద్వారా ఉపాధి పొందుతుంటే ఫారెస్ట్ ఆఫీసర్లు అడుగడున అడ్డుతగులుతున్నారని ఇప్పటికైన ఇసుకపై అంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. చివరకు పోలీసులు జోక్యం చేసుకొని రాస్తారోకోను విరమింపజేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి జన్నారం రేంజ్ ఆఫీసర్ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు బొంతల లక్ష్మణ్ ,కొత్త తిరుపతి,బొంతల రాజు, చంద్రమౌళి, అల్లం సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి



**ఖానాపూర్ ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి )** జన్నింగ్ మిల్ ఫ్యాక్టరీల్లో వేసవి సందర్భంగా ముందస్తు అగ్నిమాపక చర్యలు తీసుకునేందుకు జిల్లా కేంద్రంలోని వేద అగ్రి జిన్నింగ్ ఫ్యాక్టరీలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని అద్దిమాపక అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా ఫ్యాక్టరీల్లో జరిగే ప్రమాదాల్లో పరిస్థితుల్ని అగ్నిమాపక అధికారులు సిబ్బంది వివరించారు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలియజేశారు కార్యక్రమంలో నిర్మల్ ఆర్డీవో రత్న కల్యాణి డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీమతి లక్ష్మీ కుమారి జీవి నరసింహారెడ్డి జనరల్ మేనేజర్ జిల్లా పరిశ్రమల కేంద్రం తోపాటు ప్రభాకర్ అగ్నిమాపక అధికారి రంజి కుమార్ తో పాటు పలువురు పాల్గొని పలు సూచనలు చేశారు

## నేరడిగొండ లో ఘోర రోడ్డు ప్రమాదం

### -మాజీ బీఎస్ఎఫ్ జవాన్ మృతి




**నేరడిగొండ, ఏప్రిల్ 7: (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బోథ్ గ్రామానికి చెందిన మాజీ బీఎస్ఎఫ్ జవాన్ జక్కుల మురళి (39) అక్కడికక్కడే మృతి చెందారు. సోమవారం రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో నేరడిగొండ మార్కెట్ యార్డ్ సమీపంలో రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఆయనను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో మురళి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మాజీ జవాన్ మృతి బోథ్ గ్రామంలో విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## నస్పూర్ సబ్ స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు - నేడు విద్యుత్ అంతరాయం

**మంచిర్యాల, 7, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** నేడు బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నస్పూర్ సబ్ స్టేషన్‌లో కొత్త 8 ఎంవి ఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయబడుతుందని ఈ పనులు నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం చేపట్టబోతున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. అందువల్ల, సబ్ స్టేషన్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో స్వల్ప విద్యుత్ అంతరాయం ఏర్పడవచ్చని తెలిపారు. ఈ సమయంలో విద్యుత్ వినియోగదారులు అసౌకర్యానికి సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈన్. రాజశేఖర్ కోరారు.

## ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేసిన రైస్ మిల్ యజమానుల అరెస్ట్

ప్రభుత్వ ఆదాయాన్ని కాజేయడం చట్టరీత్య నేరం:బిబి

ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు:బిబి

కొమురం భీం జిల్లా ఎస్పీ నీతిక పంత్



**ఏప్రిల్ 7, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్-(టి) మండలం వెంకట రావు పేట గ్రామ పరిధిలో ఉన్న శ్రీ సాయి బాలాజీ అగ్రో టెక్ రైస్ మిల్ యజమానులు ప్రభుత్వానికి చెందాల్సిన సిఎం ఆర్ బియ్యాన్ని ఇవ్వకుండా దుర్వినియోగం చేసిన కేసులో నిందితులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు. వీరు తెలంగాణ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ తో కస్టమ్ మిల్లింగ్ ఒప్పందం కుదుర్చుకుని రబీ 2023--24 సీజన్‌కు సంబంధించిన ప్రభుత్వ వడ్లను మిల్లింగ్ చేసి బియ్యంగా ప్రభుత్వానికి అందించాల్సి ఉండగా సుమారు 1825.744 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఫైన్ మరియు వడ్డీతో కలిపి మొత్తం 2702.797 మెట్రిక్ టన్నుల వడ్లు లేదా రూ.6.91 కోట్ల విలువైన ధాన్యాన్ని ప్రభుత్వానికి అందించకుండా దుర్వినియోగం చేసినట్లు విచారణలో వెల్లడైంది అన్నారు.ఈ ధాన్యాన్ని ఇతర రైస్ మిల్లుల ద్వారా కోళ్ల దాణా అదేవిధంగా ఇతర అవసరాల కోసం విక్రయించి సుమారు రూ.3.8 కోట్లు అక్రమంగా పొందినట్లు, అందులో ఎక్కువ భాగాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం వినియోగించినట్లు పోలీసు దర్యాప్తులో తేలింది.సివిల్ సప్లయ్స్ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు. పరిచినట్లు ఎస్పీ నీతిక పంత్ తెలిపారు. ఈ కేసులో మరింత విచారణ కొనసాగుతోందన్నారు. ఇదే సంవత్సరం ఫిబ్రవరి 24 న నమోదైన కేసు లో 4 గురు ప్రధాన నిందితు లుగా ఉన్నారని అన్నారు.తెలంగాణ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ను మోసం చేయాలని ఉద్దేశంతో రూపాయలు 7.51 కోట్ల విలువగల నకిలీ బ్యాంక్ గ్యారంటీ సృష్టించిన కేసులో రేణిగుంట్ల శివకుమార్, రేణిగుంట్ల పద్మజ, బుద్ధ మాధురి, బుద్ధ మనీష్ లు ప్రధాన నిందితులుగా ఉన్నారు నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ ఆదాయాన్ని కాజేయాలని చూడడం తీవ్రమైన నేరమని, ప్రభుత్వానికి చెందాల్సిన ధాన్యం లేదా బియ్యాన్ని వ్యక్తిగత లాభాల కోసం దుర్వినియోగం చేయడం తీవ్రమైన నేరమని, ఇటువంటి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ నీతిక పంత్ హెచ్చరించారు.

## ఎల్లమ్మ పట్నాలు లో పాల్గొన్న ఎమ్మెల్యే



**జన్నారం,ఏప్రిల్7(ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలోని కలమడుగు గౌడ కులస్తుల ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా పోచమ్మ తల్లి బోనాలు,పూజలు నిర్వహించారు. చివరో రోజు మంగళవారం నిర్వహించిన ఎల్లమ్మ పట్నాలు మరియు బోనాలకు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని,పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి కి పెద్దపీట వేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ,సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్,నాయకులు జక్కు భూమేష్,అల్లం రవి,ముత్యం సతీష్, అబ్దుల్ ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణచంద్రరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**జన్నారం,ఏప్రిల్7(ప్రజాజ్యోతి)**పూర్ణచంద్రరావు ఫౌండేషన్ (పీ సీ ఆర్ )ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమం పట్టణంలో ప్రతి మంగళవారం వారసంత జరుగుతుంది. దీంతో జన్నారం పట్టణంతో పాటు వివిధ గ్రామాల నుండి చిరు వ్యాపారులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. వారికి మేలు చేసేలా పీసీర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముదుగు ప్రవీణ్ మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొనకల్ ఉప సర్పంచ్ అప్పల జలపతి, నోముల రాజ్ కుమార్, కాంతయ్య , చింతల సతీష, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**మంచిర్యాలప్రతినిధి ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)** నస్పూర్‌లోని సృష్టి నవోదయ సైనిక్ ఎంట్రన్స్ పాఠశాల13వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ అంబాల రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ మధుకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన సూచించారు.6వ తరగతి నవోదయ ప్రవేశ పరీక్షలో ఐదుగురు విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అంబాల రజిత, వైస్ ప్రిన్సిపల్ రమ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అవార్డులు అందుకున్న 108 సిబ్బంది.



**జన్నారం,ఏప్రిల్7(ప్రజాజ్యోతి)** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రవీంద్ర భారతి లో జరిగిన సమావేశంలో జన్నారం మండలవాసులు రాష్ట్రస్థాయి లో రాష్ట్ర ఉత్తమ ఈఎంటి లుగా జాడి రమేష్, కిషన్,ఉత్తమ పైలట్ లుగా రఫీక్,గంగాధర్ లు తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ నరసింహ, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ క్రిష్టియానో, హెల్త్ కమిషనర్ సంగీత, హైదరాబాద్ కలెక్టర్ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డులు అందుకున్నారు.రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న 108 సిబ్బందిని ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్, జిల్లా ఈఎంఈ కొండలరావు ,మండలవాసులు అభినందించారు.

## పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య



**మంచిర్యాల,7, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని కన్నెపల్లి మండలం జన్కాపూర్, టేకులపల్లి గ్రామపంచాయతీలను సందర్శించి కొనసాగుతున్న పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణలో భాగంగా పారిశుధ్య నిర్వహణను కచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలను నిరంతరం శుభ్రం చేయాలని, నీటి ట్యాంకులను ప్రతి 10 రోజులకు ఒకసారి శుభ్రపరచాలని సూచించారు. అలాగే పైప్‌లైన్‌లలో లీకేజీలు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న ఆహారం నాణ్యత, సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం గృహ నిర్మాణం చేపట్టేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే పెన్షన్ దరఖాస్తుదారులు సదరం సర్టిఫికేట్ తప్పనిసరిగా పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి రమ్య, హౌసింగ్ ఏఈ గౌతమి, పంచాయతీ కార్యదర్శులు పారిపెల్లి శ్వేత, రమణ, ఉప సర్పంచులు కోట ఇంద్రమోహన్, పోలగాని దేవక్క, ఏపీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

--- సీపీ అంబర్ కిషోర్ ఝా

పెండింగ్ కేసులపై సమగ్ర సమీక్ష

--- వేగవంతమైన దర్యాప్తుకు ఆదేశాలు



**మంచిర్యాల, 7 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసులు, వారెంట్ల అమలు, పోలీస్ సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఇప్పటివరకు నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై సీపీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం త్వరితగతిన అందేలా న్యాయాధికారులతో సమన్వయం పాటించాలని సూచించారు. దొంగతనాల నివారణ మరియు కేసుల ఛేదనపై సమీక్షిస్తూ, నేరస్తులను పట్టుకోవడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని ఆదేశించారు. రికవరీ శాతం పెంచి బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చోరీలకు పాల్పడే వ్యక్తులపై హిస్టరీ షీట్లు తెరవాలని సూచించారు. చోరీలు జరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు, కాలనీలు, వ్యాపార సముదాయాల్లో కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాల పనితీరును స్టేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక "అరైవ్-అలైవ్" కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించి, వారి ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాల ద్వారా పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, జూదం మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ పరిరక్షణకు ఐక్య పోరాటాలు చేయడానికి సిద్ధం

**– సిఐటియు జనరల్ సెక్రెటరీ తుమ్మల రాజిరెడ్డి**



మెడికల్ దందాపై నాయకులు, అధికారులపై ఎంక్వయిరీ చేయాలి మంచిర్యాల,7,ఏప్రిల్ (ప్రజా జ్యోతి): సింగరేణి సంస్థ పరిరక్షణకు ఐక్య పోరాటాలు చేయడానికి సిద్ధం కావాలని సిఐటియు జనరల్ సెక్రెటరీ తుమ్మల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లోని ఆర్ కె – 5 గని పై నిర్వహించిన సమావేశానికి జనరల్ సెక్రటరీ తుమ్మల రాజారెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్ మాట్లాడుతూ, గనులలో స్థానిక సమస్యలు పెరుగుతూ పోతున్నాయని ముఖ్యంగా కార్మిక సమస్యలైనా డ్రిల్ బిట్లు ఇవ్వకపోవడం, నాణ్యమైన డ్రిల్ రాడ్లు, గ్లౌజులు, పనిముట్లు గిరిమిట్లు ఇవ్వకపోవడం చివరకు పని స్థలాల్లో త్రాగునీటి వసతి కల్పించకపోవడం వంటి సమస్యలు పేరుకుపోవడానికి గెలిచిన సంఘాల నాయకులు గనిలోకి దిగి పనిచేయకుండా ఉండడం మూలంగానే అని విమర్శించారు. అనంతరం జనరల్ సెక్రటరీ తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీ వేదికగా కార్మిక సమస్యలు పరిష్కరిస్తారని అనుకుంటే కార్మిక సంఘాల ఫిర్యాదుతోనే మెడికల్ బోర్డు ఆపామని చెప్పడం, యువ కార్మికులు రావడం వల్లనే సంస్థ ఆర్థికంగా నష్టపోతుందని చెప్పడం సరైనది కాదని ఉద్యోగాలు ఇవ్వలేక కార్మిక సంఘాలను బదనాం చేసే పద్ధతి మానుకోవాలని, అవసరమైతే మెడికల్ దందాలో ఉన్న నాయకులు అధికారులపై ఎంక్వయిరీ చేయించి వారిపై చర్యలు తీసుకోవాలని, ఈ నెలలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.గత సంవత్సరంన్నర కాలంగా ఏఐటీయూసీ నాయకులు సమస్యలు పరిష్కారం కాకపోతే అన్ని యూనియన్లను కలుపుకుపోతామని చెప్తూ ఎన్నికల కాలపరిమితి ముగిసిందని తెలిసి ఇప్పుడు ఒంటరిగా పోతున్నారని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మిక సంఘాల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ఒకే విధంగా ఉన్నదని అందుకే కేంద్రంలో లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మాత్రం మాట్లాడటం లేదని, ఇప్పటికైనా సంస్థపై, కార్మిక సంస్థలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఏఐటీయూసీ నాయకులు పెద్దన్న పాత్ర పోషించి కలిసివచ్చే అన్ని సంఘాలతో ఈ నెలలో జేఏసీ ఏర్పాటు చేసి ప్రభుత్వంపై పోరాటం చేసి సంస్థ బకాయిలను రాబట్టుకోవాలని, కార్మిక సమస్యలను సైతం పరిష్కరించుకోవాలని లేదంటే కార్మిక వర్గంలో బాదనం కాక తప్పదని అన్నారు.లేబర్ కోడులపై ఎనర్జీ సెక్టర్ను ఒకటి చేసి నిరవధిక సమ్మె చేయడానికి సిఐటియుగా ఆల్ ఇండియా స్థాయిలో చర్చలు జరుప పోతున్నామని అన్నారు. మరోవైపు కొందరు సోషల్ మీడియా నాయకులు విమర్శించుకుంటూ ముందుకు వస్తున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు శ్రీనివాస్ హిట్ కార్యదర్శి అసిస్టెంట్ కార్యదర్శి చిగురు లక్ష్మణ్, బట్టు సురేందర్, ఫోతు వెంకటేష్, తోట విజయ్ మరియు ఇతర నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నెల 14న అంబేద్కర్ జయంతికి పూర్తి ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 7 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 14వ తేదీన పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14వ తేదీ ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో డా.బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఉదయం 9.30 గంటలకు నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించనున్నట్లు చెప్పారు. ఉదయం 10 గంటలకు ఇతర కార్యక్రమాలు నిర్వహించ బడతాయన్నారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగించాల్సిందిగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్యం, అలంకరణ, మరమ్మత్తులు, త్రాగునీటి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేయాలని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అత్యవసర సేవల కోసం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# ట్రాక్టర్ యజమానుల సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన అజ్మీరా శ్యామ్ నాయక్



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లాలో ఇసుక డీడీ ధరలను తగ్గించి ట్రాక్టర్ యజమానులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజక వర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ కోరారు. మంగళవారం ఆయన ఆసిఫాబాద్ ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పొరుగున ఉన్న మంచిర్యాల జిల్లాలో ఇసుక డీడీ ధర రూ. 400 మాత్రమే ఉండగా, ఆసిఫాబాద్ జిల్లాలో రూ. 775 వసూలు చేయడం అన్యాయమని విమర్శించారు. పెరిగిన డీజిల్ ధరల కారణంగా పాత ధరలకే ఇసుక సరఫరా చేయడం ట్రాక్టర్ యజమానులకు భారంగా మారిందని తెలిపారు. సామాన్య ప్రజలకు తక్కువ ధరకే ఇసుక అందించేందుకు ఆసిఫాబాద్ పట్టణంలో 'ఇసుక బజార్' నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే ధరలు, నిబంధనలపై స్పష్టత వచ్చే వరకు ట్రాక్టర్లపై భారీ జరిమానాలు విధించకుండా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి, ఇసుక డీడీ ధరల తగ్గింపు మరియు 'ఇసుక బజార్' ఏర్పాటు అంశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కార్మిక నేత ఏనుగు రవీందర్ రెడ్డి 41 ఏళ్ల సేవ

## 1983 నుంచి సింగరేణిలో సేవలు, పలు కీలక పదవులు

## కార్మిక సేవలను గుర్తించి డాక్టరేట్ తో సన్మానం







Webbic University

CONGRATULATIONS LETTER

To
Dr. Anugu Ravinder Reddy
4th April, 2026

Greetings from WEBBIC UNIVERSITY

Subject: Congratulations Letter

On behalf of the Board of WEBBIC UNIVERSITY, GHANA, we congratulate you on receiving the Honoris Causa award in the field of Trade Union Leadership & Workers Rights.

We appreciate the exceptional work you have done for the community.

We wish you continued success.
Regards

Prof. Felix Ofosu
Dean (Chancellor)
Webbic University

**మంచిర్యాల, 7,ఏప్రిల్ (ప్రజా జ్యోతి ):** సింగరేణి కార్మిక ఉద్యమంలో తనదైన ముద్ర వేసిన సీనియర్ ట్రేడ్ యూనియన్ నాయకుడు ఏనుగు రవీందర్ రెడ్డికి గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల సింగరేణి కార్మికులు, అభిమానులు, శ్రేయోభిలాషులు అలాగే అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందిస్తున్నారు. ఈ నెల 4న న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో నిర్వహించిన కార్యక్రమంలో, సౌత్ ఆఫ్రికాకు చెందిన వేబిక్ యూనివర్సిటీ నుంచి ఈ డాక్టరేట్‌ను రవీందర్ రెడ్డి స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఈ యూనివర్సిటీ ప్రొఫెసర్లు, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్లు , ఎంపీలు, మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డాక్టర్ ఏనుగు రవీందర్ రెడ్డి మంగళవారం “ప్రజా జ్యోతి”తో మాట్లాడుతూ, తనకు లభించిన ఈ గౌరవం 41 ఏళ్లుగా కార్మిక సమస్యల పరిష్కారానికి చేసిన నిరంతర కృషికి గుర్తింపుగా భావిస్తున్నట్లు తెలిపారు.

**సేవా ప్రస్థానం....**

1983 జనవరి 1న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీఎల్)లో ఉద్యోగంలో చేరిన ఆయన, 1985లో ట్రేడ్ యూనియన్ కార్యకలాపాల్లోకి అడుగు పెట్టారు. 1987లో జరిగిన 47 రోజుల ట్రేడ్స్‌మెన్ సమ్మెలో పాల్గొని అరెస్టయ్యారు. 1990లో జరిగిన 90 రోజుల సమ్మెలో కీలక పాత్ర పోషించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన “సకల జనుల సమ్మె”లో కంపెనీ స్థాయిలో 35 రోజుల పాటు జరిగిన సమ్మెలో చురుకుగా పాల్గొన్నారు.

**నిర్వహించిన కీలక పదవులు.....**

1990లో ట్రేడ్స్‌మెన్ అసోసియేషన్, ఎస్‌సీఎల్ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 1998--1999 మధ్య తెలుగుదేశం ట్రేడ్ యూనియన్ (టీ.ఎన్.టి.యూ.సీ)లో ఎస్ఆర్‌పీ ఏరియా సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. 2000లో టీ.ఎన్.టి.యూ.సీ స్టేట్ పబ్లిసిటీ సెక్రటరీగా, 2001లో స్టేట్ మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2003 నుంచి 2010 వరకు టీ.ఎన్.టి.యూ.సీ స్టేట్ జనరల్ సెక్రటరీగా కొనసాగారు. 2010లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్‌గా 2013 నుంచి 2016 వరకు అదేవిధంగా 2017 నుంచి 2023 సింగరేణి కార్పొరేట్ చర్చలు ప్రతినిధిగా అదే సంఘంలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సేవలందించారు. 2024 నుంచి ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టీయూసీ) జనరల్ సెక్రటరీగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. అదేవిధంగా 2008 నుంచి ఎస్ఆర్‌పీ ఏరియా లోడింగ్ అండ్ అన్‌లోడింగ్ హమాలీ వర్కర్స్ యూనియన్, అలాగే వెజిటబుల్ మార్కెట్ యూనియన్ అధ్యక్షుడిగా కొనసాగుతూ కార్మికుల సంక్షేమానికి, సంఘటిత--అసంఘటిత కార్మికుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారు.

**అవార్డులు, సేవలు....**

2003లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి “శ్రమ శక్తి అవార్డు” అందుకున్నారు. 2004లో అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) తరపున విశాఖపట్నం, గుంటూరు, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన సదస్సులు నిర్వహించారు. కార్మిక సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సామాజిక బాధ్యతల పరంగా ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా అంతర్జాతీయ స్థాయిలో గౌరవ డాక్టరేట్ లభించడం విశేషం.

**ప్రత్యేకత -- సింగరేణికి ఘనత...**

భారతదేశంలోని విశ్వవిద్యాలయాల నుంచి కాకుండా ఒక అంతర్జాతీయ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందడం గొప్ప గౌరవంగా భావించబడుతోంది. సింగరేణి బొగ్గు గనుల సంస్థ నుంచి సేవలందించిన ఇద్దరు సీనియర్ కార్మిక నాయకులకు ఈ గౌరవం దక్కడం విశేషం అందులో ఒకరు ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజెస్ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ కాగా, మరొకరు ఏనుగు రవీందర్ రెడ్డి.నల్ల బంగారం అని పిలవబడే సింగరేణి సంస్థ నుంచి ఇద్దరు కార్మిక నేతలకు అంతర్జాతీయ స్థాయిలో స్థాయిలో యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించడం సింగరేణికి గర్వకారణమని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

## ఆర్ఇఎఫ్ జిల్లా వైస్-ప్రెసిడెంట్‌గా జాడి ప్రవీణ్ కుమార్ నియామకం

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల హక్కుల కోసం ప్రవీణ్ కుమార్‌కు బాధ్యతలు



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం కనర్ గాం గ్రామానికి చెందిన జాడి ప్రవీణ్ కుమార్ రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఆర్ఇఎఫ్)లో జిల్లా వైస్-ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. ఈ నియామక పత్రాన్ని సంస్థ రాష్ట్ర నాయకత్వం అధికారికంగా విడుదల చేసింది.జడి లక్ష్మణ్ కుమారుడైన ప్రవీణ్ కుమార్ సామాజిక సేవలో చురుకుగా పాల్గొని మంచి గుర్తింపు పొందారు. ఆయన నియామకం ద్వారా జిల్లాలో ఆర్ఇఎఫ్ మరింత బలోపేతం అవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.సంస్థ తరపున ఆయనకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ ఉద్యోగుల సంక్షేమం, సాధికారత, హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని బాధ్యతలు అప్పగించబడ్డాయి. ఆయన పదవీకాలం 2026 ఏప్రిల్ 6 నుంచి 2028 ఏప్రిల్ 6 వరకు కొనసాగుతుంది.ఆర్ఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మరియు ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ నాయకత్వ సామర్థ్యంపై పూర్తి నమ్మకం వ్యక్తం చేశారు. ఈ నియామకంపై జిల్లా వ్యాప్తంగా నాయకులు, మిత్రులు, ప్రజలు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు

## అమ్మవారిని దర్శించుకున్న ఆర్జేడీ



**బాసర ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్జెడి సత్యనారాయణ మాజీ డిఇఓ రవీందర్ రెడ్డి.. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు వేద పండితులు... ఘనంగా సన్మానించిన వీజూ మైసాజి.. నాగ భూషణ విద్యాలయ ప్రిన్సిపల్ బాబురావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు కొక్కుల గంగాధర్.. బంగారు మహేష్.. తదితరులున్నారు

## ఉపాధి హామీ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్



**ఉట్నూర్ ఏప్రిల్ 7**ఉట్నూర్ మండలంలోని బాబా పూర్ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులను మంగళవారం సర్పంచ్ మెస్రం గంగాదేవి ప్రభాకర్ ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ భూముల్లో మట్టి కాలువల తవ్వకాల పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఉపాధి హామీ కూలికి పని కల్పించేలా చూడాలని రైతులకు ప్రజలకు ఉపయోగపడే పనులను చేయాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ రజిత ఫీల్డ్ అసిస్టెంట్ జలపత్, ఈజీఎస్ మెట్లు శంకర్, దుందేరావ్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## వేసవి భద్రతే లక్ష్యం-గనుల్లో అవగాహన సదస్సు నిర్వహణ.




**మందమర్రి, ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి ):** సింగరేణి సంస్థ కార్మికుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ గనుల వద్ద వేసవి అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా కెకె-5 గనిలో ఉద్యోగులకు ప్రత్యేక సమావేశం జరిగింది.ఆరోగ్య అధికారి డా. పి. లోక్నాథ్ రెడ్డి మాట్లాడుతూ వడదెబ్బ లక్షణాలు, ప్రథమ చికిత్సపై వివరించారు. ఎండల సమయంలో నీరు, ఓఆర్ఎస్, మజ్జిగ వంటి ద్రవాలు ఎక్కువగా తీసుకోవాలని, మద్యపానం, ధూమపానం నివారించాలని సూచించారు.గని అధికారులు కార్మికులు సూచనలు పాటించి ఆరోగ్యంగా ఉండాలని, సురక్షిత ఉత్పత్తిలో ఆరోగ్యం కీలకమని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మంత్రాల అనుమానంతో హత్య.. నిందితుడు మళ్లీ అరెస్ట్

హన్మంతరావు హత్య కేసు: పరారీలోనుండి పట్టుబడ్డ నిందితుడు

గొడ్డలితో హత్య.. నెలల తర్వాత నిందితుడి అరెస్ట్

పంచాయితీ ఫలించలేదు.. హత్యతో ముగిసిన వివాదం

కస్టడీ నుంచి పరారీ.. మళ్లీ పోలీసులకు చిక్కిన నిందితుడు

**గోలేటి ఎక్స్ రోడ్ వద్ద నిందితుడి పట్టివేత**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం పిట్టగూడ గ్రామంలో జరిగిన ఉర్వేత హన్మంతరావు హత్య కేసులో నిందితుడు రాయిసిడం వినోద్ కుమార్‌ను పోలీసులు మళ్లీ అరెస్ట్ చేశారు. రెబ్బెన సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ఈ వివరాలను వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం... హన్మంతరావు మంత్రాలు చేస్తున్నాడనే అనుమానంతో వినోద్ కుమార్ కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురవుతున్నారని భావించారు. ఈ వివాదంపై గ్రామ పెద్దలు పంచాయితీ నిర్వహించి ఇరువర్గాలను శాంతింపజేయాలని ప్రయత్నించినప్పటికీ విభేదాలు కొనసాగాయి.ఈ క్రమంలో 2025 నవంబర్ 1న పొలం పనులు ముగించుకుని ఇంటికి చేరుకున్న హన్మంతరావుపై వినోద్ కుమార్ తన ఇంటి ఎదుట గొడ్డలితో దాడి చేసి హత్య చేశాడు. ఈ దాడిలో హన్మంతరావుకు మెడపై తీవ్ర గాయాలు కాగా చెవి తెగిపోయినట్లు పోలీసులు తెలిపారు. సంఘటన సమయంలో అక్కడే ఉన్న భార్య బోజ్జు బాయిని కూడా హత్య చేస్తానని బెదిరించగా, ఆమె భయంతో అక్కడి నుంచి పారిపోయింది.హత్య అనంతరం మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే పోలీస్ కస్టడీలో ఉన్న సమయంలో మూత్ర విసర్జనకు వెళ్తానని చెప్పి సిబ్బందిని తోసివేసి పరారయ్యాడు. ఈ ఘటనపై రెబ్బెన పోలీస్ స్టేషన్‌లో మరో కేసు నమోదు చేశారు.నిందితుడు పరారీలో ఉండటంతో జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. కఠిన నిఘా నేపథ్యంలో ఏప్రిల్ 7న గోలేటి ఎక్స్ రోడ్ ఆటో స్టాండ్ వద్ద నిందితుడిని మళ్లీ అదుపులోకి తీసుకున్నారు.నిందితుడిని కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఏఎస్పీ తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో కృషి చేసిన రెబ్బెన సీఐ సంజయ్, ఎస్సైలు వెంకటకృష్ణ, వెంకటేష్ తదితర పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కోసం పాటుపడత ఎమ్మెల్యే రామరావ్ పటేల్

20 కోట్ల నిధులతో భైంసా నుండి నిగ్వ మహారాష్ట్ర బోర్డర్ రోడ్ కు శంకుస్థాపన

ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యేల చే ప్రొసీడింగ్స్‌లు తీసుకోవడం ఏంటి

ప్రొటాకల్ ఉల్లంఘించిన సర్పంచ్ ల పై చర్యలు తప్పవు అన్న ఎమ్మెల్యే





**బాసర ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** రాజకీయాలకతీతంగా ముధోల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే రామరావ్ పటేల్ అన్నారు. మంగళవారం కుబీర్ మండలంలోని మాలేగామ్ గ్రామంలో బైంసా నుండి మిర్జాపూర్, లింగా, కుంబి, నిగ్వ మహారాష్ట్ర బోర్డర్ వరకు 20 కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్న రోడ్డుకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం గత పది సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న రహదారిని బాగు చేయడం జరుగుతుందన్నారు. దశల వారీగా గ్రామీణ రోడ్లను మెరుగుపరుస్తానన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం పలుమార్లు ముఖ్యమంత్రి, మంత్రులను నియోజకవర్గ శాసనసభ్యునిగా కలవడం జరిగిందన్నారు. అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తున్న ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రిని మంత్రులను, ప్రధానమంత్రిని కేంద్ర మంత్రులను, కలవడం జరుగుతుందన్నారు. బాసర ఆలయానికి నిధులు మంజూరు చేయాలని, గత పాలకుల నిర్లక్ష్య వైఖరి వల్ల ఆలయ అభివృద్ధి కుంటుపడిందని పలుమార్లు శాసనసభలో ప్రస్తావించడంతోపాటు, ముఖ్యమంత్రికి మంత్రులను కలవడం జరిగిందన్నారు. 75 సంవత్సరాల చరిత్రలో తాను శాసనసభ్యునిగా ఎన్నికైనప్పటినుండి ఎవ్వరు మాట్లాడని విధంగా బాసర ఆలయం గురించి ఎక్కువగా మాట్లాడటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పలుమార్లు సమస్యలు విన్నవించడంతో ఒకేసారి ఆలయ నిర్మాణానికి 225 కోట్లు, ముధోల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 200 కోట్లు నిధులు మంజూరు కావడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. అప్పట్లో నిధులు మంజూరు చేయకపోతే మంత్రి కొండా సురేఖ సమక్షంలో భిక్షాటన చేసైనా ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అభివృద్ధి కోసం ప్రోటోకాల్ ప్రకారం అందరినీ విన్నవిస్తున్న దశల వారిగా నిధులు తెచ్చుకుంటున్నామని అన్నారు. అయితే ప్రోటోకాల్‌కు విరుద్ధంగా ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యే వద్ద కొంతమంది సర్పంచ్ లు ప్రొసీడింగ్‌లు తీసుకోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా కొందరు సర్పంచ్ వ్యవహరించాల్సిందిగా సూచించారు. తప్పు చేస్తే నా పని నేను చేయాల్సి వస్తుందని, అభివృద్ధి పనులు చేయడానికి స్వాగతిస్తానని, తన ప్రతిష్టకు భంగం కలిగిస్తానంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా తన వద్ద భేదాభిప్రాయాలు లేవని రాజకీయాలకతీతంగా అందరి పనులు చేస్తానని సూచించారు. సరస్వతి అమ్మవారి ఆశీర్వాదం తనపై ఉందని నాహాయంలో ఆలయ పున నిర్మాణం కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రెండున్నర సంవత్సరాల్లో పార్టీలకు అతీతంగా నాలుగు వేల మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో జరిగిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సిర్పూర్ (టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు




**ఏప్రిల్ 7, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో ఈ రోజు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ కె.హరిత అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలో సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కె.హరిత, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి, డిఎంహెచ్ఓ సీతారాం, డిడబ్ల్యుఓ భాస్కర్,అడిషనల్ కలెక్టర్ డేవిడ్,లతోకలిసి సిర్పూర్ (టి)శాసనసభ్యులు హరీష్ రావు మాట్లాడు తూ... జిల్లాలో వైద్యసేవలు మెరుగు పడుతున్నాయని, డాక్టర్లు మరియు వైద్య సిబ్బంది ఇంకా శ్రమించాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో సిజేరియన్ సెక్షన్లు చేస్తున్నామని,అత్యవసర సేవలు కూడా మెరుగు పడాలని సూచించారు.కాగజ్ నగర్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని శరవేగంగా పూర్తి చేయనున్నామని తద్వారా సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ ఇరుకుల్ల మంగ, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.సుభోద్, డాక్టర్లు, అంగన్వాడీ ఆయాలు, టీచర్లు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ లను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుమన్ రాథోడ్

**మాజీ ఎమ్మెల్యే చే మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్ కు సన్మానం**



**ఉట్నూర్, ఏప్రిల్ 7** ఉట్నూర్ లోని బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రితీష్ నివాసంలో మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ సుమన్ బాయి నేతృత్వంలో ఖానాపూర్ మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన అంకం మౌనిక మహేందర్ కౌన్సిలర్లుగా ఎన్నికైనా సత్యవతి, గుమ్ముల ఆనంద్ దంపతులకు శాల్వలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుమన్ రాథోడ్ మాట్లాడుతూ ఖానాపూర్ పట్టణ ప్రజలకు మంచి సేవలు అందించి ప్రజల్లో మరింత గుర్తింపు పొందాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉట్నూర్ బిజెపి మండల అధ్యక్షులు బింగి వెంకటేష్, బిజెపి నిర్మల్ జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, బిజెపి నాయకులు కల్వ రవి, రాథోడ్ శేషారావు,సీపతి లింగా గౌడ్, సాడిగే రాజేశ్వర్, శ్రీనివాస్ ఉగ్గే విజయ్, అర్జున్ సింగ్, గాలి శ్రీకాంత్, పొన్నం జగన్ పటేల్ పాల్గొన్నారు..

## సోనాల పి.హెచ్.సిలో ఘనంగా ‘ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



**సోనాల, ఏప్రిల్ 07:** ప్రజా జ్యోతి స్థానిక సోనాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గ్రానజ)లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారంప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మరియు సిబ్బంది ప్రజలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, మారుతున్న జీవనశైలికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పౌష్టికాహారం తీసుకోవడం, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ అనిత, హెచ్ఈఓ యశోద, సూపర్‌వైజర్లు కవిత, సంధ్య, ఫార్మసిస్ట్ మనోహర్ హెల్త్ అసిస్టెంట్ లింగారెడ్డితో పాటు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు ఆసుపత్రి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పై జోగు రామన్న వ్యాఖ్యలు అర్థరహితం

**యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాయిచరణ్ గౌడ్**



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి ఎనుముల రే వంత్ రెడ్డి పై మాజీ మంత్రి జోగు రామన్న చేసిన విమర్శలు కేవలం రాజకీయ ఉనికి కోసమేనని, అవి అత్యంతహాస్యాస్పదంగా ఉన్నాయని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్య క్షుడు, కౌన్సిలర్ సాయిచరణ్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగాసాయిచరణ్ గౌడ్ మాట్లాడుతూ పదేళ్ల పాటు అధికారంలో ఉండి జిల్లా అభివృద్ధిని విస్మరించిన జోగు రామన్నకు, ఇప్పుడు హఠాత్తు గా మహిళా గౌరవం గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో బతుక మ్మ చీరల పేరుతో నాసిరకం వస్త్రాలను పంపిణీ చేసి ఆడ బిడ్డల ఆత్మగౌరవాన్ని దెబ్బతీ సింది నిజం కాదా? అని ప్రశ్నిం చారు. సీఎం రేవంత్ రెడ్డి నా ణ్యమైన ‘చిలుక పచ్చ’ రంగు చీరలను పంపిణీ చేస్తామంటే ఓర్వలేక కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారంటీ లతో ప్రజల గూటికి కాంగ్రెస్,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 20 0 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి హామీలను అమలు చేస్తూ వారి జీవితాల్లో వెలుగు లు నింపుతోందని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని చూసి త ట్టుకోలేకనే బీఆర్ఎస్ నాయకులు బురదజల్లే రాజకీయా లకు పాల్పడుతున్నారని ధ్వ జమెత్తారు. జోగు రామన్న మంత్రిగా ఉన్నప్పుడు ఆది లాబాద్ జిల్లాకు చేసిన ఒక్క మేలైనా చెప్పగలరా అని ఆ యన సవాల్ విసిరారు. చనాకా – కొరాటా వంటి సాగునీటి ప్రాజెక్టులను గాలికొదిలేసి, ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నా రని విమర్శించారు. ముఖ్య మంత్రి పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

## వడూర్ పిహెచ్‌సీలో ఉచిత వైద్య శిబిరం:



**నేరడిగొండ, ఏప్రిల్ 07 ప్రజాజ్యోతి :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకగా చేపట్టిన ‘ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక’ రెండో విడత కార్యక్రమం నేరడిగొండ మండలంలో ఉత్సాహంగా సాగుతోంది. మంగళవారం మండలంలోని వడూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి) పరిధిలో ఉచిత వైద్య శిబిరం మరియు (ఎన్ సి డి) స్క్రీనింగ్‌ను వైద్య సిబ్బంది విజయవంతంగా నిర్వహించారు. హెచ్ఈఓ పవార్ రవీందర్ పర్యవేక్షణలో వైద్య బృందం స్థానిక ప్రజలకు రక్తపోటు (బీపీ ), మధుమేహం (షుగర్ ) వంటి పరీక్షలు నిర్వహించారు. వ్యాధి లక్షణాలు ఉన్న బాధితులకు అక్కడికక్కడే అవసరమైన మందులను పంపిణీ చేశారు. మారుతున్న జీవనశైలి కారణంగా వస్తున్న దీర్ఘకాలిక వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాపాయాన్ని తప్పించుకోవచ్చని వైద్యులు సూచించారు. ప్రతి పౌరుడికి మెరుగైన వైద్య సేవలను చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగానే రెండో విడత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. ఈ శిబిరంలో స్థానిక వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొని గ్రామస్థులకు సేవలందించారు.

## డా బిఆర్ అంబేద్కర్ జయం తి ఉత్సవాలను విజయవంతం చేయండి

**ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్**

**వాల్ పోస్టర్ విడుదల**



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబే ద్కర్ జయంతి ఉత్సవాలను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయ వంతం చేయాలని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ అదిలాబాద్ లోని తన నివాసంలో ఇంద్రవెల్లి కి చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ కార్యవర్గం ఆధ్వర్యంలో 135 వ. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం సంఘ సభ్యులు ఎంపిని జయంతి ఉత్సవాలు కార్యక్రమంలో ముఖ్య అతిథి లుగా రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సోన్కంలే జితేందర్, ప్రధాన కార్యదర్శి, కామ్లే మారుతి, సభ్యులు లహదాస్ సావంత్, దిలీప్ మోరే, రాజు వర్ధన్, మస్కి ఉత్తం, సూర్యవంశి, కేస్లాపూర్ సర్పంచ్ మి శ్రమ్ తుకారాం, తేజ పురుష, కోవా రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అంకుశపూర్‌లో కొత్త సీసీ రోడ్ నిర్మాణం ప్రారంభం



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని అంకుశపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా కొత్త సీసీ రోడ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రధాన వీధిలో రూ.3 లక్షల ఖర్చుతో నిర్మించనున్న రోడ్ పనులకు అనుమతి లభించడంతో నేడు ఘనమైన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లవాడలో సర్పంచ్ టేకం గంగారం భూమి పూజ చేసి రోడ్ నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “దేశానికి గ్రామాలు వెన్నెముకలాంటివి. గ్రామ అభివృద్ధి దేశ అభివృద్ధికి పునాది” అని అన్నారు. ప్రారంభోత్సవంలో వార్డ్ సభ్యులు విమల బాయి, మద్రి బాలు, బండి మల్లేష్, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్

**ఉట్నూర్, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** ఉట్నూర్ మండలంలోని బా బాపూర్ గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులను మంగళవారం సర్పంచ్ మెస్రం గంగాదేవి ప్రభాకర్ ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ భూము ల్లో మట్టి కాలువల తవ్వకాల పనులు ప్రారంభించినట్లు ఆ యన తెలిపారు. ప్రతి ఉపాధి హామీ కూలికి పని కల్పించేలా చూడాలని రైతులకు ప్రజలకు ఉపయోగపడే పనులను చే యాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ టెక్నిక ల్ అసిస్టెంట్ రజిత, ఫీల్డ్ అసి స్టెంట్ జలపత్, ఈజీఎస్ మె ట్లు శంకర్, దుందేరావ్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చే మున్సిప ల్ చైర్మన్ కౌన్సిలర్ కు సన్మా నం



**ఉట్నూర్, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** ఉట్నూర్ లోని బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రితేష్ నివాసంలో మంగళవా రం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ సుమన్ బాయి నేతృత్వంలో ఖానాపూర్ మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా ఎన్నికైన అంకం మౌనిక మహేందర్, కౌన్సిలర్లుగా ఎన్నికైనా సత్యవతి, గుమ్మల ఆనంద్ దంపతులకు శాల్వాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుమన్ రాథోడ్ మాట్లాడుతూ ఖానాపూర్ పట్టణ ప్రజలకు మంచి సేవలు అందించి ప్రజ ల్లో మరింత గుర్తింపు పొందాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉట్నూర్ బిజెపి మండల అధ్యక్షులు బింగి వెంకటేష్, బిజెపి నిర్మల్ జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, బిజెపి నాయకులు కాల్వరవి, రాథోడ్ శేషారావు,సీపతి లింగా గౌడ్, సాడిగే రాజేశ్వర్, శ్రీనివాస్, ఉగ్గే విజయ్, అర్జున్ సింగ్, గాలి శ్రీకాంత్, పొన్నం జగన్ పటేల్ పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు సంతోష్




**ఉట్నూర్,ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి ఉట్నూర్** సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు సంతోష్ అన్నారు. మంగళవారం ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి కార్యాలయ చాంబర్ లో ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ తో కలిసి వివిధ విభాగాల అధికారులతో ఐ టి డి ఎ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి వివరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా సంచాలకులు మాట్లాడుతూ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోని గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, గిరిజన సంక్షేమం దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హత గల ప్రతి గిరిజనుడికి అందే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి విభాగం పరిధిలో చేపడుతున్న కార్యక్రమాలు, లక్ష్యాల సాధన, ఎదురవుతున్న సమస్యలు, పరిష్కార మార్గాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఆరోగ్యం, గిరిజన సహకార సంస్థ (జి సి సి), ఇంజినీరింగ్, విద్య, గురుకులాలు, మహిళా – శిశు సంక్షేమ శాఖ, ఉద్యానవనం, వ్యవసాయం, గ్రామీణ నీటి సరఫరా, భూ వివాదాలు, అటవీ హక్కుల చట్టం తదితర అంశాలపై ఆయా విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతనుమెరుగుపరచాలని, సంక్షేమ పథకాల ఫలాలు లబ్ధిదారులకు సమయానికి చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, భూ హక్కులు, త్రాగునీరు, ఆరోగ్య సేవలు, విద్యా రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ సమావేశంలో నాలుగు జిల్లాల డి డి లు, ఎ పి ఓ (పి వి టి జి), డిప్యూటీ ఈ.ఓ., టి.డబ్ల్యూ. ఈ.ఈ., ఐ టి డి ఎ పరిపాలన అధికారి, ఆరోగ్యశాఖ, గిరిజన సహకార సంస్థ అధికారులు, ఎ టి డి ఓ లు, జె డి ఎం, పెసా సమన్వయకర్త, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిప్పిరి సభ గ్రాండ్ సక్సెస్

**జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణు లకు ధన్యవాదాలు**

**డీసీసీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** బజార్ హత్నూర్ మండలం పిప్పిరి వద్ద సోమవారం నిర్వహించిన బహిరంగ సభ అపూ ర్వ విజయం సాధించడం పట్ల ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ క మిటీ (డీసీసీ)అధ్యక్షులు డా క్టర్ నరేష్ జాదవ్ హర్షంవ్యక్తం చేశారు. అందరి సహకారం, కృషి వల్ల విజయ వంతమైం దని అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రా ష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మం త్రి మల్లు భట్టి విక్రమార్క లతో పాటు సభలో పాల్గొన్న టీ పీ సీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకి, ముఖ్య మంత్రి ముఖ్య సలహాదారులు రాజ్యసభ సభ్యులు వేం నరేం దర్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు పి సుదర్శన్ రెడ్డి కి కృతజ్ఞ తలు తె లుపుతూ పిప్పిరి సభను విజయవంతం చేసినందుకు మం చిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కి,బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ కి, ఆదిలాబాద్ నియోజకవర్గం ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి కి,ఆదిలా బాద్ జిల్లా ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు భారీగా తరలివచ్చిన ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పిప్పిరి సభ వేదికగా ముఖ్యమంత్రి ఆదిలాబాద్ అభివృద్ధికి అనేక హామీలు ఇ చ్చారని నరేష్ జాదవ్ పేర్కొ న్నారు. జిల్లాకు యూ నివర్సి టీ, ఇంజనీరింగ్ కళాశాల త్వ రలోనే నిర్మిస్తామని హామీ ఇ చ్చారని,ఇది విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తుం దని అన్నారు. బోథ్ నియోజక వర్గ వరప్రదాయని కుప్టి ప్రాజె క్ట్ పనులు, అలాగే ప్రాణహిత ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన మాట జిల్లా రైతాంగా నికి కొండంత అండ అని తెలిపారు. జూన్ 2 లోపు ఆదిలా బాద్ ఎయిర్పోర్ట్ పనులు ప్రారంభించేలా ప్రభుత్వం కృతని శ్చయంతో ఉందన్నారు. ఆదిలాబాద్ – ఆర్మూర్ రైల్వే లైన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుం దని, స్థానిక బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు తీసుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. సహజ వనరులు పు ష్కలంగా ఉన్న ఆదిలాబాద్ ను జిల్లాలో ఇండస్ట్రియల్ కా రిడార్ ఏర్పాటు చేస్తామని , పర్యాటక రంగంలో జిల్లాను రాష్ట్రంలోనే ముందు వరుస లో నిలుపుతామని ముఖ్య మంత్రి హామీ ఇచ్చారని వివ రించారు. పిప్పిరి సభను కవర్ చేసిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు డాక్టర్ నరేష్ జాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కా ర్యక్రమంలో ఆయన తోపాటు టిపిసిసి మాజీ జనరల్ సెక్రెట రీ గంద్రత్ సుజాత, మాజీ డి సిసి సాజిద్ ఖాన్, మాజీ మా ర్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర జ నరల్ సెక్రెటరీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ఆదిలాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, గిమ్మ దీపక్, జిల్లా అధికార ప్రతినిధి బాలూ రి గోవర్ధన్ రెడ్డి, మాజీ ము న్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు బండి దేవదాస్ చారి, మల్యాల కరుణాకర్, గౌలి సంజీవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పా ల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**బాసర ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** కుంటాల మండల కేంద్రంలో ఇటీవలే అనారోగ్యంతో స్వర్గస్తులైన వారి బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే రామారావు పటేల్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబ సభ్యులను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబాలకు ధైర్యం చెప్పి, ఈ కష్టకాలం లో తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## ముక్రా కే గ్రామ పంచాయతీ స ర్పంచ్ గైక్వాడ్ జైపాల్ ను శా లువాతో సన్మానించిన గ్రామ స్థులు



**ఇచ్చోడ, ఎప్రిల్ 7,( ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని ముక్రా (కే) గ్రా మ పంచాయతీ సర్పంచ్ గై క్వాడ్ జైపాల్ సోమ వారం పిప్పిరి గ్రామంలో జరిగిన ప్ర జాపాలన, ప్రగతి ప్రణాళిక కా ర్యక్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ము ఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమా ర్క, జిల్లా ఇంచార్జి మంత్రి జూ పల్లి కృష్ణారావు, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే అనిల్ జాద వ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ ల చేతుల మీదుగా ఐ.ఎస్.ఓ. సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ముక్రా (కే)గ్రామ ప్రజలు సర్పంచ్ గైక్వాడ్ జైపాల్‌ను శాలువాల తో ఘణంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మా గ్రామానికి ఐ.ఎస్. ఓ. సర్టిఫికెట్ రావడం ఎంతో ఆనందంగా ఉంది అని, ఇది గ్రామస్తులందరి సమిష్టి కృషి అని,ఈ సర్టిఫికెట్‌ను మాగ్రామానికి వచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలాజీ, వార్డు సభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** పట్టణంలోని వినాయక్ చౌక్ బాలక్ మందిర్ పాఠశాలలోని పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షిషా మంగ ళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును పర్యవేక్షించిన ఆయన, కేంద్రంలోని వస తులపై సంతృప్తి వ్యక్తం చేశా రు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూ డాలని, నిబంధనల ప్రకారం పరీక్షలు పకడ్బందీగా నిర్వ హించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తహసి ల్దార్ శ్రీనివాస్, ప్లైయింగ్ స్క్వా డ్ బృందం అధికారులు ఉదయ్‌రావు, ప్రేమ్ నివాస్, చీఫ్ సూపరింటెండెంట్ సారాఖా తూహన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యజ్వేందర్ తదితరులు పా ల్గొన్నారు.

# స్టాక్ మార్కెట్ పేరుతో భారీ మోసం

**ఇద్దరు నిందితులు అరెస్ట్, రిమాండ్**

**అధిక లాభాలు ఇస్తామని న మ్మబలికి అమాయక ప్రజల నుంచి ఒక కోటి రూ 19 లక్ష లు మోసం**

**మొబైల్ ఫోన్లు, బ్యాంక్ పాస్ బుక్ లు,ఆస్తి స్థల పత్రాలు స్వాధీనం**

**దాదాపుగా 25 మందిని మోసం చేసిన నేరగాళ్లు ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** ఉట్నూరు మండలం లక్కారం నవోదయ నగర్ కు చెందిన ఎ1) సయ్యద్ జావీద్ (39) 2) కొత్తపెల్లి గంగాధర్ (35) నూరు మండలం ఘన్ పూర్ గ్రామానికి చెందిన కొత్త పెల్లి గంగాధర్ 35, మల్లయ్య ఆర్ ఎం పీ డా క్టర్ అరెస్టు చేసి రి మాండ్ తరలించినట్లు పోలీ సులు తెలిపారు. ఆన్లైన్ స్టాక్ మార్కెట్లో అధిక లాభాలువ స్తాయం టూ అమాయకులను మోసం చేసి దాదాపు ఒక కోటి 19 లక్షల వరకు వసూలు చే సిన ఇద్దరు ఘరానా మోసగా ళ్లను ఉట్నూర్ పోలీసులు అరె స్ట్ చేయడం జరిగిందని ఆది లాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ వివరాలను వెల్లడించారు. ఉట్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 35/2026 316(2), 318(4) 3(5) దీహీ కింద కేసు న మోదు చేసి ఇద్దరు నిందితు లను అరెస్ట్ చేసినట్లు, ఈ కే సులో ఇద్దరు నిందితులు నిందితులు ఆన్లైన్ స్టాక్ మా ర్కెట్లో అధిక లాభాలు వస్తా యని నమ్మబలికి ఉట్నూర్, పరిసర గ్రామాల 25 మంది అమాయక ప్రజలను పెట్టు బడులు పెట్టేలా ప్రలోభపెట్టి, మొత్తం



రూ.1,19,04,000/- వసూలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అధిక లాభాలు వస్తాయంటూ అప్లికేషన్ ద్వారా లాభాలను చూపిస్తూ వారి వద్ద అధిక మొత్తంలో డబ్బులను వసూలు చేసి మోసంచే యడం జరిగిందని తెలిపారు. మోసం చేసి వసూలు చేసిన డబ్బులతో జల్సాలకు పాల్ప డుతూ ఇళ్లు, ఓపెన్ ప్లాట్స్ కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు ఆది వారం ఫిర్యాదుదారుడు ఆనంద్వార్ మనోజ్ కుమార్ (21), షాంపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యా ప్తు చేపట్టారు. నిందితుల వద్ద నుంచి ఐఫోన్ 16 ప్రో, వివో వి29ఈ, వివో వై 2 మొబైల్ ఫోన్లు,



బ్యాంక్ పాస్ బుక్ లు, ఓపెన్ ప్లాట్ పత్రాలు, ఇళ్లకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. సోమవారం ఇద్దరూ నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలి పారు. కేసు దర్యాప్తు కొనసా గుతోంది. అధిక లాభాల పేరుతో మోసాలకు గురి కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంకా ఎవరైనా బాధితులు ఉంటే నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించ వలసిందిగా తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉట్నూర్ ఎస్సై గుంపుల విజయ్, సిబ్బంది నరేష్, తానాజీ, బాబ్జి, ఉష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న గాంజా గస్తీ

**గాంజా, మత్తు పదార్థాల పట్ల యువత అప్రమత్తంగా మెలగాలి**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల.**




**ఖానాపూర్ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లాలో గాంజా గస్తీ కార్యక్రమం ఆయా పోలీస్ స్టేషన్లో ఎస్హెచ్ఓ సర్కిల్ ఇన్స్పెక్టర్ ల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల అన్నారు యువత గాంజా మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు కడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండకూరు గ్రామంలో మంగళవారం ఆ ప్రాంత ఎస్సై నిర్వహించారు గంజా వినియోగం మత్తు పదార్థాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతూ, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఆదేశాల మేరకు గాంజా గస్తీకార్యక్రమాన్ని విస్తృతంగా, సమర్థవంతంగా అమలు చేస్తోంది.ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పట్టణాలు, గ్రామాల్లోని ప్రజలకు, విద్యార్థులకు గాంజా వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గాంజా, మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు, యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని వివరించారు. ముఖ్యంగా యువత గాంజా వంటి మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గాంజా, మత్తు పదార్థాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు, గాంజా విక్రయం లేదా వినియోగంపై సమాచారం ఎవరైనా సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వాళ్ళ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు. వేసవి సెలవులు సమీపి స్తున్నందున యువత అప్రమత్తంగా ఉంటూ క్రీడా తో పాటు ఇతరత్రా నైపుణ్య కార్యక్రమాల పట్ల ఆకర్షితులై జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి తప్ప మత్తు పదార్థాల వైపు మరలరాదని ఎస్పీ జానకి షర్మిల సూచించారు

## హత్య కేసులో తండ్రి కొడుకు లకు యావజ్జీవ కారాగార శిక్ష జరిమానా

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు**

**ఒక్కొకరికి రూ 1000/చొప్పు న రూ 2,000 జరిమానా**

**2023 లో ఇచోడ పోలీస్ స్టేష న్ లో కేసు నమోదు.**

**20 సాక్షుల విచారణ భూమి విషయంలో తగాద**

**కోర్టు లైజన్ అధికారి, సిడిఓ లను అభినందించిన జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండలం సాత్ నం బర్ గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు ఎ1) వనోలే సూర్య కాంత్ (27), ఎ2) వనోలే పాం డురంగ్ (51) లకు ఓ హత్య కేసులో జీవిత ఖైదు కారాగార శిక్ష విధించినట్లు కోర్టు లైసెన్ అధికారి ఎం గంగా సింగ్ తెలి పారు. కోర్టు లైసెన్ అధికారి ఎం గంగా సింగ్ తెలిపిన వివ రాల ప్రకారం, ఇచ్చోడ మండ లం సాత్ నంబర్ గ్రామానికి చెందిన ఫిర్యాదుదారురాలు వనోలే కవిత (భర్త: ఈశ్వర రావు) 26.12.2023 న ఉద యం 10:30 గంటలకు ఇచ్చో డ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్సై జి. నరేష్ క్రైం నం.230/2023 యు/సెక్షన్ 302 ఆర్/డబ్లు 34 ఐపిసి కింద కేసు నమోదు చేశారు.పరిశోధనలో తండ్రి కొ డుకులు ఎ1 వనోలే సూర్య కాంత్, ఎ2 వనోలే పాండురం గలు కలిసి మృతుడు వనోలే ఈశ్వరరావునుఇచ్చోడ సిరిచెల్మ చౌరస్తా వద్ద గొడ్డలి, కత్తి, సుత్తితో హత్య చేసినట్లు తేలిందని, సాత్ నెంబర్ గ్రామం లో గల ఒక ఎకరం వ్యవసా య భూమి వివాదం కారణం గా ఈ హత్య జరిగినట్లు విచా రణలో వెల్లడైంది. అప్పటి సి ఐ పి. చంద్రశేఖర్ నిందితుల ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పూర్తి స్థాయి ద ర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయగా, సిడిఒ బి. రవీందర్ రెడ్డి 20 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. పిపి ఎ.ఎ. రహీ మ్ సాక్షులను సమర్థంగా విచారించి నేరాన్ని రుజువు చేశారు.దీంతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. ప్రభాకర్ రావు ఎ1 వనోలే సూర్యకాం త్, ఎ2 వనోలే పాండురంగ్ లకు ఇద్దరికీ జీవిత ఖైదు శిక్ష, ఒక్కొక్కరికి రూ.1000/- జరిమానా విధించారు.ఈ కేసులో నిందితులకు శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## కొత్తపేట పంచాయతీ రికార్డులు పరిశీలించిన ఎంపీ ఓ రత్నాకర్ రావు




**ఖానాపూర్ ఏప్రిల్ 7( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీ సందర్శించి కార్యాలయంలో గల రికార్డులను మండల పరిషత్ అధికారి చిక్యాల రత్నాకర్ రావు మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా పంచాయతీలో గల నర్సరీ తో పాటు వైకుంఠధామం పరిసర ప్రాంతాలను సందర్శించి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమంలో ప్రజా సమస్యలతో పాటు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని రత్నాకర్ రావు అన్నారు ఎప్పటికప్పుడు పంచాయతీ పాలకవర్గంతో పాటు కార్యదర్శి విధులు నిర్వహించి పాలన జరిగేందుకు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు ప్రజలకు సహకరించాలని అన్నారు

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి బోథ్ నియోజకవర్గ సమస్యల మాల వేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్







**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 6 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని పిప్పిరి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కలిసి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి న పలు కీలక అంశాలను ప్రతి పాదించారు. ఈ సందర్భంగాము ఖ్యమంత్రి బోథ్ నియోజకవర్గానికి రూ 200 కోట్ల యంగ్ ఇండియా స్కూల్, లిఫ్ట్ ఇరిగే షన్ ప్రాజెక్టు లు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కృతజ్ఞ తలు తెలిపారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు సమస్యలను ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువ చ్చారు. బోథ్‌లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు దగ్గర చేయా లని, బుగ్గారం, సుంకిడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల తో పాటు 22 కొత్త చెరువుల నిర్మాణం, 18 చెరువులకు మరమ్మతు లతో పాటు 23 చెక్ డ్యాంల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, దహేగాం ప్రాజె క్ట్ నిర్వాసితులైన 200కుటుం బాలకు పునరావాసం కింద ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లు మంజూరు చేయా లని కోరారు. బోథ్ సెంట్రల్ లైటింగ్, రింగ్ రోడ్డు కోసం 43 కోట్లు కేటాయించాలని, ఇచ్చోడ సిరి కొండ డబుల్ రోడ్డు, సిరిచేల్మ పులగం పాండ్రి, భరంపూర్ మోర్కండి, జందాపూర్ – కరంజి రోడ్డు, నిలిచిపోయిన రోడ్డు పనులను పూర్తి చేసి కొత్త రోడ్లకు నిధులు కేటాయించాలని కోరారు. నేరడి గొండ, ఇచ్చోడ, బోథ్, తల మడుగు, సోనాల, భీంపూర్, సిరికొండ మండలాల్లో ఇంటి గ్రే టెడ్ ఆఫీసులు నిర్మించాలని కోరారు. బోథ్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. బోథ్ లో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరారు. వ్యవ సాయ రంగానికి సంబంధించి తలమడుగు మండలంలోని సుంకిడిలో మార్కెట్ కమిటీ ఏర్పాటు చేయాలని, దీంతో తలమడుగు, తాంసి, బీంపూర్ మండలాల రైతులకు ప్రయోజనం జరుగుతుందని కోరారు. వర్షా కాలంలో కురిసిన భారీ వర్షాలకు నష్టపో యిన పంటలకు నష్టపరిహారం ఎకరాకు ?10,0 00 వెంటనే ఇవ్వాలని కోరారు. జొన్న, మొక్కజొన్న పంటలను పరిమితులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, అవసరమైతే కొనుగోలు కేంద్రాలను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఇచ్చోడ పిహెచ్ సి ను 30 పడకల సిహెచ్ గా అ ప్‌గ్రేడ్ చేయాలని, నియోజకవర్గానికి అదనంగా 2000 ఇం దిరమ్మ ఇళ్లు మంజూరుచే యాలని కోరారు. గిరి వికాసం పథకంలో నిధులు పెంచాలని కోరారు. గ్రామాల అభివృద్ధి కోసం 20కోట్లు, రైతుల పొలాల కోసం వెళ్ళే రోడ్ల నిర్మాణాని కి ?20 కోట్లు మొత్తం 40 కోట్లు ఎస్ డి ఎఫ్ నిధులు మంజూరు చేయాలని కోరారు. కుంటాల, గాయత్రి, పొచ్చెర, కనకాయి జలపాతా లను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. సిరిచెల్మ మల్లికార్జున స్వామి దేవాలయం, భరం పూర్ వెంకటేశ్వర స్వామి దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయిం చాలని కోరారు. ఇచ్చోడలో షాదిఖానా నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అటవీ అనుమతుల కారణం గా నిలిచిపోయిన రోడ్లకు వెంటనే క్లియరెన్స్ ఇవ్వాలని కూడా కోరారు. మధుర (లబానా/ బంజారా) వర్గాన్ని ఎస్ టి జాబి తాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభు త్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని ఎమ్మెల్యే కోరారు. ఈ అన్ని అంశాలను ముఖ్య మంత్రి కి వినతి పత్రం రూపంలో సమర్పించినట్లు తెలిపారు.

# ఖజ్జర్ల లో ఘణంగా శ్రీ విఠల్ రుక్మిణి విగ్రహ ప్రతిష్టాపన







**పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**దేవుళ్ళ కార్యక్రమానికి కచ్చి తంగా హాజరవుతా**

**విటలేశ్వరుని రూపమే వెంకటే శ్వర స్వామి**

**తలమడుగు, ఎప్రిల్ 7, (ప్రజా జ్యోతి)** తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామం లో మహార్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిం చిన శ్రీ విఠల్ రుక్మిణి విగ్రహ ప్ర తిష్టాపన మంగళవారం ఘణంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకి



సభ్యులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కార్యక్రమం ఏదైనా ప్రజ లందరూ కలిసికట్టుగా చేసుకోవాలన్నా రు. విఠల్ రుక్మిణిల ఆశీర్వాదం గ్రామం పై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. విట లేశ్వరుని రూపంలో సాక్షాత్తు వేంకటేశ్వర స్వామి పండరిపూర్‌లో దర్శనమిస్తారని



చెప్పిన జగన్నాథుడి మాటను గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడి గా తాళ్ళ రవిందర్



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాజ్యాధి కార పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షు డిగా తాళ్ళర విందర్ నియమితు లయ్యారు. పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు ఈ నియా మకం జరిగింది. ఈ సందర్భంగా తాళ్ళర విందర్ మీడియా ద్వారా తన కృతజ్ఞతలను తెలియజేశారు. తాళ్ళ రవిందర్ మాట్లాడు తూ నా మీద నమ్మకంతో ఆ దిలాబాద్ జిల్లా బాధ్యతలను అప్పగించిన నా దైవం, నానా యకుడు తీన్మార్ మల్లన్నకి నాశిరస్సు వంచి పాదాభివం దనాలు తెలియజేస్తున్నాను. ఈ పదవిని ఒక అధికారంగా కాకుండా, జిల్లా ప్రజలకు సేవ చేసే గొప్ప బాధ్యతగా భావి స్తున్నాను. అలాగే నాకు అం డగా నిలిచిన జిల్లా ఇంచార్జి కొమ్ముల ప్రవీణ్ రాజ్ కి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రజినీ కు మార్ యాదవ్ అన్నకి హృద యపూర్వక కృతజ్ఞతలు. పార్టీ జెండాను జిల్లాలోని ప్రతి గడ పకు తీసుకెళ్లడమే నా లక్ష్యం. నిరుద్యోగులు, రైతులు, బడుగు బలహీన వర్గాల గొంతుకై పనిచేస్తూ జిల్లాలో పార్టీ బలో పేతానికి అహర్నిశలు శ్రమిస్తా ను అని, పార్టీనాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, రాజ్యాధి కారసాధనదిశగా కార్యకర్తలను సమన్వయం చేసు కుంటూ ముందుకు సాగుతాను అని పేర్కొన్నారు. ఈ నియామకం పట్ల జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ తాళ్ళ రవిందర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బోరిగాం గ్రామంలో పారిశుద్ధ పనులు

**-పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ ఏ ఈ సతీష్**



**నేరడిగొండ ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి :** నేరడిగొండ మండ లంలోని బొరిగాం గ్రామంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రా మ సర్పంచ్ రాథోడ్ వినేష్, పంచాయతీ రాజ్ ఏఈ సతీష్ కలి సి గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించి పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. ముఖ్యంగా మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, నిల్వ నీటి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఏఈ సతీష్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పారిశుధ్యంపైనే ఆధారపడి ఉంటుందని తెలిపారు. మురుగు కాలువల్లో చెత్త పేరుకుపోవడం వల్ల నీరు నిలిచిపడి దోమలు, ఇతర వ్యాధికారక కీటకాలు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వెంటనే కాలువలను శుభ్రం చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సర్పంచ్ రాథోడ్ వినేష్ మాట్లాడుతూ గ్రామస్తుల ఆరోగ్యమే తమకు ప్రాధాన్యత అని తెలిపారు. ఏఈ సూచనల మేరకు యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య పనులు చేపడతామని చెప్పారు. మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించి అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ ఇంటి పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాలువల్లో ప్లాస్టిక్ వంటి వ్యర్థాలను వేయకుండా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద కేసులో పోలీసుల అదుపులో నిందితులు

**ఏఎస్పీ సాయి కిరణ్ వెల్లడి**



**ఖానాపూర్ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లామామడ మండల పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈనెల 6న దండుగుల సాయిరాం (24 ) అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై మామడ గ్రామం నుండి దిమ్మదుర్తి గ్రామానికి వెళ్తున్న సమయంలో, గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యి ఘటన స్థలంలోనే మృతి చెందినట్లు ఫిర్యాదు అందిందని ఈ మేరకు మామడ పోలీసులు "డెత్ బై నెగ్లిజెన్స్" కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని నిర్మల్ ఏఎస్పీ సాయికిరణ్ తెలిపారు దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా, ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్‌ను ఒక మైనర్ నడిపిస్తున్నట్లు గుర్తించడంతో ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని, డ్రైవర్‌తో పాటు వాహన యజమాని ఆలకుంట రామును పోలీస్ స్టేషన్‌కు తరలించి అదుపులో తీసుకున్నామన్నారు మైనర్‌కు వాహనం నడిపేందుకు అనుమతించినందుకు యజమానిపై, సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేశామన్నారు మోటార్ వెహికల్ యాక్ట్,ఇతర సంబంధిత చట్టాల ప్రకారం తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని త్వరలో పూర్తి వివరాలు సేకరించి తెలియజేస్తామనిఏఎస్పీ సాయి కిరణ్,తెలిపారు.

# ఆన్లైన్ ఇసుక విధానంపై ట్రాక్టర్ యూనియన్ ఆందోళన

**ఎమ్మెల్యే కోవ లక్ష్మికి ట్రాక్టర్ యూనియన్ వినతి**

**గ్రామీణ ప్రాంతాల్లో ఆన్లైన్ ఇసుక రవాణా సమస్యలు**

**పాత డీడీ విధానం తిరిగి ప్రారంభించాలని యూనియన్ డిమాండ్**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోవ లక్ష్మి మేడం వద్ద ట్రాక్టర్ యూనియన్ సభ్యులు తమ సమస్యను వివరించారు. గతంలో రూ.1400 డీడీ తీసుకుని ఇసుక రవాణా నిర్వహించేవిధానం అమల్లో ఉండగా, ప్రస్తుతం ప్రభుత్వం ఆన్లైన్ విధానం ద్వారా మాత్రమే ఇసుక తవ్వకం, రవాణా చేయాలని ఆదేశాలు జారీ చేయడాన్ని ట్రాక్టర్ యూనియన్ సభ్యులు సమస్యగా పేర్కొన్నారు.యూనియన్ సభ్యుల ప్రకారం, ఆన్లైన్ విధానం ప్రాక్టికల్గా సరిగా పనిచేయడం లేదని, గ్రామీణ ప్రాంతాల్లో నెట్వర్క్ మరియు సాంకేతిక సమస్యల కారణంగా ఇబ్బందులు పెరుగుతున్నాయి. దీనివల్ల తమ ఉపాధి దెబ్బతింటోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పాత డీడీ విధానాన్ని తిరిగి ప్రారంభించాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మికి యూనియన్ వినతి చేశారు. కొత్త విధానం వల్ల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఇసుక రవాణాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు ట్రాక్టర్ యూనియన్ హెచ్చరించింది.ఎమ్మెల్యే కోవ లక్ష్మి స్పందిస్తూ, యూనియన్ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.

# వేసవి క్రీడా శిక్షణ తరగతులు నిర్వహించేందుకు దరఖాస్తులు చేసుకోవాలి

**జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి**

**ఖానాపూర్ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించే వేసవి క్రీడ శిక్షణ శిబిరాలను నిర్వహించేందుకు అర్హులైన వ్యాయామ ఉపాధ్యాయులు సీనియర్ క్రీడాకారులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి బి శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు దరఖాస్తులు ఈనెల 15 తేదీ వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ 25 రెండవ అంతస్తులో తమ అనుభవంతో పాటు క్రీడా ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకున్న వాటిని పరిశీలించి స్పోర్ట్స్ అథారిటీ తెలంగాణ శాఖ ఆదేశాల మేరకు అర్హులను నియమించి సమ్మర్ క్యాంపు నిర్వహణ బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు కార్యాలయ పనివేళల్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు

# పశువులకు 'గాలికుంటు' నివారణ టీకాలు



**నేరడిగొండ ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని సవర్గం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జాదవ్ కళ్యాణి మహేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పశువులకు వచ్చే ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా టీకాలు అందిస్తుందని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా వర్షాకాలం, చలికాలం మార్పుల సమయంలో పశువులు వ్యాధుల బారిన పడకుండా ముందస్తుగా టీకాలు వేయించడం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య బృందం పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ రాథోడ్ జీవన్ సిబ్బంది వెంకన్న, కూన సురేష్ గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయంలో మున్సిపల్ దంపతులకు సన్మానం



**ఖానాపూర్ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్ శ్రీ వీరాంజనేయ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సందర్భంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ దంపతులను ఆలయ కమిటీ సన్మానించి హనుమాన్ ఆశీర్వాదాలను అర్చకులు నిమ్మగడ్డ నాగరాజు శర్మ ముత్యాల పోచమ్మఆలయ అర్చకులు శరత్ శర్మలు అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఖానాపూర్ దివంగత మాజీ ఎమ్మెల్యే అజ్మీరాగోవింద్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కేంద్ర మాజీ మంత్రి సముద్రలా వేణుగోపాల చారి

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎంబడి. రాజేశ్వర్**



**ఖానాపూర్ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ మాజీ శాసనసభ్యులు అజ్మీరా గోవిందు నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం విధితమే అయితే వారి కుటుంబ సభ్యులను మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ ఎస్,వేణుగోపాల చారి టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ మంగళవారం గోవింద్ నాయక్ సతీమణి కుటుంబ సభ్యులతో పాటు సోదరుడు హరినాయక్‌కి పరామర్శించారు ఖానాపూర్ లో మూడు పర్యాయాలు గెలిచి ప్రజల్లో మంచి పేరు సంపాదించిన గోవినాయక్ మరణం తీరనిలోటని అన్నారు వీరి వెంట జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు బనవత్ గోవింద నాయక్ బీసీ సెల్ నాయకులు డాక్టర్ ఇస వేని మనోజ్ యాదవ్, స్వర్ణ ప్రాజెక్టు మాజీ అధ్యక్షులు ఒల్లత్రి.నారాయణరెడ్డి దేవరకోట మాజీ డైరెక్టర్ సంతోష్ కుమార్, సతీష్ వర్మ తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో జూన్ లో ఏ. ఐ.,సైబర్ సెక్యూరిటీ అంశాలలో శిక్షణ ఒప్పందం



**ఇచ్చోడ, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రం లోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భార త్ కేర్ స్వచ్ఛంద సంస్థతో తేదీ ఏప్రిల్ 7 2026 నాడు రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , సైబర్ సెక్యూరిటీ అంశాలలో 80 గంటల శిక్షణ ఇవ్వడానికి అవగాహన కార్య క్రమం ఒప్పందం కుదుర్చుకు న్నారని,ఈ మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అచ్చి శ్రీనివాస్, భారత్ కేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మహమ్మద్ ఖురేషి మధ్య అంగీ కారం జరిగింది. ఈ శిక్షణ ఈ సంవత్సరం జూన్ నెల నుండి ఆన్లైన్, ఆఫ్లైన్ విధానాల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుందని, విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు భార త్ కేర్ సంస్థ ద్వారా సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరుగుతుందని ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితంగా ఇవ్వ బడుతుంద ని, ఇప్పుడు మారుతున్న కా లానికి అనుగుణంగా ఆర్టిఫి షియల్ ఇంటలిజెన్స్ మరు మరియు సైబర్ సెక్యూరిటీ చాలా ప్రాధాన్యత సంతరిం చుకున్నాయని తెలిపారు. ఇంజనీర్ ఇంజనీరింగ్ చదువు తున్న విద్యార్థులకు ఇచ్చే శిక్షణను ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఇవ్వడానికి ముందుకు వచ్చినటువంటి భారతీయ సంస్థను ప్రిన్సిపాల్ అభినందించారు. ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఇదొక సువర్ణ అవకాశం అని దీనిని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగంచేసుకోవాలని తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని శిక్షణ కార్యక్రమాలు తమ విద్యార్థులకు నిర్వహిస్తామని అలాగే ప్రస్తుతం ఇంటర్ రెండవ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇచ్చోడలో ప్రవేశాలు పొందడం ద్వారా ఇలాంటి ఆధునిక టెక్నాలజీకి సంబంధించినటు వంటి శిక్షణ కార్యక్రమాలు వారికి అందజేస్తామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అచ్చి శ్రీనివాస్ తెలిపారు.

# ప్రజారోగ్యమే లక్ష్యంగా పని చేసి ఆరోగ్య ఆదిలాబాదుగా తీర్చిదిద్దాలి









కలెక్టర్ రాజర్షిషా

ప్రతి ఒక్కరూ ఆరోగ్య స్పృహ కలిగి ఉండాలి

ఎంపీ గోడం నగేష్

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** ప్రజారోగ్యమే లక్ష్యంగా పని చేసి ఆరోగ్య ఆదిలాబాదుగా తీర్చిదిద్దాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా వైద్య శాఖ అధికా రులకు సూచిం చారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం స్థానిక రిమ్స్ ఆసు పత్రి ఆడిటోరి యంలో నిర్వహించిన ప్రపం చ ఆరోగ్య దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ఆదిలాబాదు పార్లమెంటు సభ్యులు గోడం నగేష్, ఆదిలాబాదు నియోజ కవర్గ శాసన సభ్యులు పాయల శంకర్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజారోగ్యమే లక్ష్యంగా పని చేసి ఆరోగ్య ఆదిలాబాదుగా తీర్చిదిద్దాలని, సోమవారం నుండి ప్రారంభ మైన ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా సేఫ్ మదర్ హుడ్, ఎయిడ్స్ నివారణ, ఆయుష్ వంటి అంశాల పై వారం రోజుల పాటు అవగాహన కార్యక్ర మాలు ఉంటాయని తెలిపారు. రిమ్స్ ఆసు పత్రి జిల్లాకే కాకుండా పొరుగు రాష్ట్రాల ప్రజలకు కూడా మెరుగైన వై ద్య సేవలు అందిస్తోందని కొనియాడారు. ముఖ్యంగా సర్జికల్ ఆంకాలజీ విభాగంలో జరుగు తున్న శస్త్రచికిత్సలు, శిశు మరణాల రేటును తగ్గిం చేందుకు చేపట్టిన 'సంకల్ప' ప్రోగ్రామ్ ద్వా రా రిమ్స్ కు జాతీయ స్థాయి గుర్తింపు, టీబీ నివారణలో జిల్లా యంత్రాంగం సాధించిన పురోగతికి గాను అవార్డులు రావడం అభినంద నీయ మన్నారు. పాఠశాల స్థాయి నుండే పిల్లలు గుట్కా, పాన్ మసాలా, మద్యం, గంజాయి వంటి అలవాట్లకులోన వుతుండటం ఆందోళనకరమని, ఇటువంటి వారిని గుర్తించి రిమ్స్ లేదా స్వచ్ఛంద సంస్థ లు నడిపే డి-అడిక్షన్ సెంటర్లలో చేర్పించా లని ఆశా కార్యకర్తల కు సూచించారు. అలాగే గర్భిణీ స్త్రీలలో రక్తహీనత (అని మి యా) సమస్య తీవ్రంగా ఉందని, అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారం, ఐరన్ ఫో లిక్ యాసిడ్ మాత్రలను సక్ర మంగా వాడేలా చూడాలన్నారు. ఆర్.ఎం.పిల వద్ద కు వెళ్లి అనవసరమైన యాంటీబయా టిక్స్, ఇంజక్షన్లు తీసుకోవడం వల్ల కిడ్నీలు దెబ్బతి నే ప్రమాదం ఉందని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించు కోవాలని కోరారు. వేసవి కాలం దృష్ట్యా ప్రజలు ఆరోగ్య జాగ్ర త్తలు పాటించాలని, తగి నంత నీరు తాగ డం, 6 నుండి 7 గంటల నిద్ర, సోషల్ మీడి యాకు దూరంగా ఉంటూ యోగా, వ్యాయా మం వంటివి అలవర్చుకోవాలని సూచించా రు. ఆదిలాబాదు పార్ల మెంటు సభ్యులు గోడం నగేష్ మాట్లాడుతూ, మానవ జీవితం చాలా స్వల్పమైనదని, డబ్ల్యూహెచ్ఓ నివేది కల ప్రకారం సగటు జీవితకాలం 60 నుండి 70 ఏళ్లకు తగ్గిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా ఏప్రిల్ 7వ తేదీన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒక ప్రత్యేక థీమ్‌తో అవగాహన కార్యక్రమాలు నిర్వ హిస్తోంద ని, ఇది కేవలం సంబరాల కో సం కాకుండా మన ఆరోగ్యంపై మనకు అవగాహన కలిగించే 'అలారం' వంటిదని పేర్కొన్నారు. నేటి సమాజంలో 30-40 ఏళ్లకే అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని, ప్రజ ల్లో ఆరోగ్య స్పృహ పెరిగితే ప్ర భుత్వం వైద్యం కోసం చేసే భారీ ఖర్చు తగ్గుతుందని అభి ప్రాయపడ్డారు. ముఖ్యంగా క్షే త్రస్థాయిలో పనిచేసే ఆశా వ ర్కర్లు, వైద్య సిబ్బంది పాత్ర కీ లకమని కొనియాడారు. గ్రామీణ ప్రాంతా ల్లో ప్రజలు వైద్యుల ను ఎంతగానో నమ్ముతా రని, వారికి సరైన అవగాహన క ల్పించాలని ఆయన సూచించారు. గ్రామాలలోని ఆర్ ఎం పీలు ప్రథమ చికిత్సకు పరి మితం కాకుండా హైడోస్ మందులు, పెయిన్ కిల్లర్లు ఇవ్వడం వల్ల ప్రాణాపాయం సంభ విస్తోందని హెచ్చరించారు. గతంలో బజార్ హత్నూర్, గాది గూడ వంటి మండలాల్లో కిడ్నీ సమస్యలతో పలువురు మృతి చెంద డానికి విదేశాల నుండి వచ్చిన అనర్హులైన వ్యక్తు లు చేసే వైద్యమే కారణమని గుర్తు చేశారు. యువత గంజాయి, గుట్కా, సిగరె ట్లు వంటి వ్యసనాలకు బానిసలవుతున్నారని, దీనిపై కఠిన నియం త్రణ అవసరమని పేర్కొన్నారు. శారీరక, మానసిక దృఢత్వం కోసం ప్రతి ఒక్కరూ నడక, యోగాధ్యానం వంటి అల వాట్లను జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఆరోగ్యవం తమైన సమాజ నిర్మాణంలో ప్రజా ప్రతినిధు లు, ప్రభుత్వ యంత్రాంగం, ప్రజలు భాగ స్వాములు కావాలని ఆకాంక్షిస్తూ అందరికీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభా కాంక్షలు తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో మనిషి ఏ రంగంలో ఉన్నా విపరీతమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఒత్తిడి నుండి బయటప డాలన్నా, ఆ రోగ్యంగా ఉండాలన్నా మనం తీసుకునే ఆహారం, క్రమం తప్పని వ్యాయా మం, నడక వంటి అంశాలను సమన్వయం చేసుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు. భారతదేశం ప్ర పంచానికి అందించిన గొప్ప వరం యోగా అని, 2014-15 లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యోగా ప్రాముఖ్యత ను ప్రపంచ వేదికలపైచాటి చెప్పినప్పుడు మొదట్లో కొందరు విమర్శించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అయితే, ఐక్య రాజ్య సమితి లో యోగాను గుర్తించిన తర్వాత, శాస్త్రీయం గా దీని వల్ల మందుల వాడకం దాదా పు 44 శాతం తగ్గిందని అనేక పరిశోధనలు నిరూపిస్తున్నా యని వివరించారు. యోగాను అలవరచుకోవడం ద్వారా సుమారు 50 నుండి 60 శాతం వరకు రోగాల బారిన పడకుండా ఉండవచ్చని, ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవన శైలిలో భాగం చేసుకో వాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, త ప్పనిస రిగా సమయానికి ఆ హారం, నిద్ర తీసుకో వాలని సూచించారు. బయట ఫుడ్ తీసుకో కుండా ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాల ని సూచించారు. ఈ సందర్భంగా టి బి నియంత్రణపై ప్రతిజ్ఞ చేసి, ఆయుష్ దినోత్స వానికి సం బంధించిన పోస్టర్ ను ఆవిష్కరిం చారు. తదుపరి ఉత్తమ వైద్య సేవలు అందించిన పలువురు వైద్యులకు, సిబ్బంది కి, నిక్షయ మిత్రాలకు కలెక్టర్, ఎం పీ ప్రశంస పత్రాలను అందజే శారు. అనంత రం నూతన టిబి ఎక్స్‌రే యంత్రాన్ని కలెక్టర్, ఎంపీ ఆవిష్కరించి, టిబి వ్యా ధిగ్రస్థులకు నిక్షయా పోషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యా రోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, లీగల్ అడ్వైజర్ దాసరి గంగారాం, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డూరులో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



**నేరడిగొండ, ఏప్రిల్ 07 ప్రజాజ్యోతి :** మండలంలోని వడ్డూర్ గ్రామంలో మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( పి హెచ్ సి) ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఆరోగ్య సంరక్షణ, వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాల బారిన పడకుండా ఉండవచ్చని సూచించారు. అనంతరం వైద్య సిబ్బంది ప్రజలకు పలు ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూన శ్రీకాంత్,ఉప సర్పంచ్ మమత రవీందర్, హెచ్.ఈ.ఓ, హెల్త్ అసిస్టెంట్ జగదీష్ రెడ్డి, ఎం.ఎల్.హెచ్.పి మౌనిక, ఏ.ఎన్.ఎం సంగీత, ఐకేపీ సి సి, బండారి విద్యాసాగర్,ఆశా కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే సిరికొండ అభివృద్ధి

నాడు చిక్కుమాన్ ప్రాజెక్ట్ నిర్మించారు

నేడు దాని అభివృద్ధికి మరి కొ న్ని నిధులు కేటాయించారు

సిరికొండ సర్పంచ్ బొడ్డ దత్తాత్రి



**సిరికొండ, ఏప్రిల్ 7, (ప్రజా జ్యోతి)** నాడు కాంగ్రెస్ ప్రభుత్వం వై ఎ స్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి హాయంలోనే సిరికొండ అభి వృద్ధి చెందిందని, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హాయంలో సిరికొండ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి పనులు మంజూరు చేశారని సిరికొండ గ్రామపంచాయతీ సర్పంచ్ బొడ్డ దత్తాత్రి అన్నా రు.సిరికొండ మండల కేంద్రంలో చుట్టుపక్కల గ్రామా రైతులు ఇంత సంతోషంగా రెండు పర్యాయాలు పంటలు పండి స్తున్నారు అంటే దానికి ముఖ్య కారణం కాంగ్రెస్ ఆనాటి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చీక్మన ప్రాజెక్టు నిర్మించడం అన్నారు.అంతేకాకుండా ఈనాటి కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సోమ వారం పిప్పిరి గ్రామ బహిరంగ సభ వేదికగా చీకమన్ ప్రాజె క్టు అభివృద్ధి కోసం 31.52 కోట్ల రూపాయల కేటాయించి నందుకు ఆయన ప్రభుత్వాని కి కృతజ్ఞతలు తెలిపారు. కచ్చితంగా సిరికొండ గ్రామ ప్రజ లందరూ కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి రుణపడి ఉండా ల్సిన అవసరం ఉన్నదని, 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఒక తట్టెడు మట్టి కూడా ప్రాజెక్టు నుంచి తీ యలేకపోయింది అంటే ఎంతటి నిర్లక్ష్యమో రైతులు గమనిం చాలని రైతుల కోసం రైతురు ణమాఫీ రెండు లక్షల రూపాయలు ఒకేసారి చేయడం జరిగింది. రైతు భరోసా, రైతు బీమా, రైతులకు సబ్సిడీ యంత్రాలు, రైతులకు కూడా బోర్లు బావులు కూడా సర్వే చేయడం జరుగుతుంది. రైతుల పక్షపాత ప్రభుత్వమేదైనా ఉంది అంటే కచ్చితంగా అది కాంగ్రెస్ ప్రభుత్వం అని కుండ బద్దలు కొట్టి చెప్పవచ్చు, సిరికొండ గ్రామ ప్రజలు ఇది గమనించి కాబట్టి రైతులు ఈ ప్రభుత్వా నికి ఎంత రుణపడి ఉండాల్సి న అవసరం ఉందో మీరే గమనించాలి అని అన్నారు. మరో కసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సిరికొండ మండలం తర పున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వసతి గృహాల్లో వంద శాతం ప్రవేశాలు కల్పించాలి

**రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి శాఖ అ డిషనల్ డైరెక్టర్ శ్రీధర్ ఆదేశం**





**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల ప్రభుత్వ వసతి గృహాల్లో 202 6-27 విద్యా సంవత్సరానికి గానూ వందశాతం ప్రవేశాలు కల్పించాలని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అడిష నల్ డైరెక్టర్ సి. శ్రీధర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లాలో పర్యటించి పలు వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ఇచ్చోడ, బజార్‌హ త్నూర్ ప్రాంతాల్లోని ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలతో పాటు ఆదిలాబాద్‌లోని కళాశాల బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లోని రికార్డులను, రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, విద్యార్థులతో నేరుగా ముచ్చ టించారు. వసతి గృహాల్లో అందుతున్న భోజన సదుపా యాలు, ఇతర సౌకర్యాల గురించి ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన లోపాలను తక్షణమే సవరించాలని అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మం దిరంలో వసతి గృహ సంక్షేమ అధికారులతో ఆయన సమీ క్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ వసతి గృహాల్లో ఇంటర్నెట్ సౌకర్యం కల్పించి, విద్యార్థులకు డిజిటల్ తరగతులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రతినెలా విద్యార్థులకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించేలా మెడికల్ క్యాం పులు ఏర్పాటు చేయాలని, అలాగే ప్రతి రెండు నెలలకో సారి సమావేశం నిర్వహించి నాణ్యమైన ఆహారం అందేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్ల సంఖ్యను పెంచాలని, వివిధ విభాగాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి వివరాలను ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు. అలాగే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎ స్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల స మీక్ష, ఎస్సీ స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్, మ్యాన్యువల్ స్కావెంజర్స్ కమిటీ సమావే శాలను ప్రతి మూడు నెలలకు ఒకసారి విధిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి సునీత, ఎఎస్ డబ్లు ఓ లు నారాయణ రెడ్డి, నర్సింగ్, వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సంక్షేమమే మా ధ్యేయం

**2వ బెటాలియన్ టిజిఎస్ పి లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం**

**ముఖ్య అతిథిగా హాజరైన అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్**







**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ (టిజిఎస్ పి) బెటాలియన్ల సమగ్ర అభివృద్ధి, సిబ్బంది సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధా న్యతని రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏడిజిపి) సంజయ్ కుమార్ జైన్ పేర్కొన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలోని 2 వ బెటాలియన్ టిజిఎస్ పి లో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రా రంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ఎదుర్కొనే ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని, వారి కి మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యం గా ఈ ప్రాజెక్టులను చేప ట్టినట్లు వివరించా రు. బెటా లియన్ ఆవరణలో సిబ్బంది సౌకర్యార్థం నిర్మించిన వివిధ అభివృద్ధి పనులను అదనపు డీజీపీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వీటిలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, సోలార్ పద్ధతిలో పనిచేసే ద్విచ క్ర, నాలుగు చక్రాల వాహనాల పార్కింగ్ షెడ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే వాహనాల నిర్వహణ కోసం వీల్ అలైన్ మెంట్ షెడ్, సిబ్బంది వ్యక్తిగత అవసరాల కోసం లాండ్రీ రూమ్, నిరంతర నీటి సరఫరా కోసం నిర్మించిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకును ఆయన జాతికి అంకితం చేశారు.మా నసిక ఉల్లాసం కోసం బెటాలి యన్‌లో క్రీడా సదుపాయాల ను మెరుగు పరిచినట్లు సంజయ్ కుమార్ జైన్ తెలిపారు. ఇందులో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్చరీ (విలువిద్య) గ్రౌండ్‌ను ప్రారంభించడంతో పాటు, సిబ్బందికి కొత్త క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఆధునిక సదుపా యాలు కల్పించడం వల్లసిబ్బంది మరింత ఉత్సాహంతో, సమర్థవంతంగా విధులు నిర్వ హించగలరని, క్రీడలు ఒత్తిడిని తగ్గించి, ఆరోగ్యాన్ని కాపా డతాయన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని అన్ని బెటాలియన్లను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్, 2వ బెటాలియన్ కమాండెంట్ బి. వెంకటేశ్వరరెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఇటీవలి మరణించిన డిసిఓ నర్సయ్య కుటుంబానికి జిల్లా అధికారుల ఆర్థిక సహాయం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 7 ,( ప్రజాజ్యోతి ).** జిల్లాలో డిసిఓ గా పని చేస్తూ, రోడ్డు ప్రమాదంలో మరణించిన నర్సయ్య కుటుం బానికి జిల్లా అధికారులు మంగళవారం ఆర్థిక సహాయం చేశారు. కలెక్టర్ ఛాంబర్ లో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతులమీదు గా చెక్కులు, జిల్లా అధికారుల సంఘం తరుపున నగదు అందిం చారు.కలెక్టర్ మాట్లాడుతూ, వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. చెక్కులను అందించినవారిలో సిపిఓ జీవరత్నం, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఎస్టీఓ సరోజ, డిపిఓ శ్రీనివాస్, ఈడి ఎస్సీ కార్పొరే షన్ శంకర్, ఎస్సీ, మైనారిటీ, బిసి సంక్షేమ శాఖల అధికారులు దయానంద్, మోహన్ సింగ్, శ్రీనివాస్, డిసిఎస్ఓ రాజేందర్, డిఎం ఇండస్ట్రీస్ నరసింహా రెడ్డి, ఇతర అధికారుల ఉన్నారు.

## Onsite FIR తో ప్రజలకు పోలీస్ సేవ సౌకర్యం

**ఎస్పీ నితికా పంత్: కేసులు స్థలంలోనే నమోదు**

**గ్రామీణ ప్రాంత మహిళలు, వృద్ధులకు తక్షణ సహాయం**

**డయల్ 100 ద్వారా పోలీసులు వెంటనే చేరి నమోదు**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** జిల్లా ప్రజలకు వేగవంతంగా, పారదర్శ కంగా పోలీస్ సేవలను అందించేందు కు జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ విధానాన్ని అమలు చేస్తున్నారని తెలి పారు. ఎస్పీ ప్రకారం, హత్యాయత్నం, అత్యా చార యత్నం, దోపిడీ/ చోరీ, మహిళలు-చిన్నారులపై నేరాలు, తీవ్ర రోడ్డు ప్రమాదాలు, పోక్సో కేసులు, ఎస్సీ/ఎస్టీ కేసులు, బాల్య వివాహాలు ర్యాగింగ్ వంటి ఘటనల్లో బాధితులు పోలీస్ స్టేషన్‌కు రాకుండా వారు ఉన్న ప్రదేశానికే పోలీసులు వెళ్లి నమోదు చేస్తారు. సంఘటన స్థలంలోనే కేసు నమోదు చేయడం వల్ల ఆధారాలు వేగంగా సేకరించబడతాయి మరియు నిందితులను త్వరగా పట్టుకోవచ్చు. ఈ విధానం గ్రామీణ ప్రాంత ప్రజలు, మహిళలు, వృద్ధులకు అత్యంత ఉపయోగకరమని ఎస్పీ పేర్కొన్నారు. ఎలాంటి సంఘ టన అయినా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదిం చాలని, డయల్ 100 ద్వారా సమాచారం అందిస్తే పోలీసులు మీ వద్దకే చేరి సేవలు అందిస్తారు అని చెప్పారు.కౌటాలలో నమోదు కౌటాల పోలీస్ స్టేషన్ పరిధిలో గుడ్లబోరి గ్రామానికి చెందిన ఓ మహిళ తన ఇద్దరు కుమార్తెలపై దాడి చేసిన ఘటనలో, సోమవారం రాత్రి 8 గంటలకు డయల్ 100కు ఫిర్యాదు అందింది. సమాచారం అందుకున్న బ్లూకోల్ట్ సిబ్బంది రమేష్, రాకేష్ సంఘటన స్థలానికి చేరుకొని చంద్రశేఖర్కు సమాచారం అందించారు. వాను అక్కడికే చేరి నమోదు చేసి, ఉచితంగా కాపీ బాధితులకు అందించారు.ఎస్పీ నితికా పంత్ తెలిపారు, తెలంగాణ పోలీస్ శాఖ ప్రజల భద్రత, సౌకర్యం కోసం ఇలాంటి వినూత్న సేవలను మరింతగా అమలు చేయడానికి కట్టుబడి ఉందని.వారు పేర్కొన్నారు